ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003

ఉదయం ★★ Regd. A-394

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 28-00
అర్ధ సంవత్సరానికి	రు 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు	
కంటాక్టు కాలం అం. 13	4-00
(100 అం. 12 నెలలు ,,	3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు ,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు ,,	4-00

సంపుటి: 1 సంచిక: 195 :: సికిందరాబాద్, 17-4-1961 సోమవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

ఎన్నికల సవాలును ఎదుర్కోటానికి కాంగ్రెస్ సర్వసన్నద్ధం

పార్టీ బలం ఏమాత్రం తగ్గలేదని శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

ఒరిస్సాలో విజయం తమదేనని ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 16

కాంగ్రెస్ పార్టీకి దేశమంతటా కూడా ఇదివరకు ఉన్నంత బలం ఈ నాడు కూడా ఉన్నదని, వచ్చే ఎన్నికల సవాలును విజయవంతంగా ఎదురుకోటానికి పార్టీ సర్వ సన్నద్ధంగా ఉన్నదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవ రెడ్డి నేడిక్కడ ఉద్ఘాటించారు.

పత్రికా విలేకరులతో ముచ్చటిస్తున్న శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెస్ వాదులలో అంతరంగిక విభేదాల విషయం ఎలా ఉన్నప్పటికీ, ఎన్నికలతో పరతి పక్షాలను ఓడించటానికి మాత్రం కాంగ్రెస్ వాదులంతా ఏకమై నిలబడగలరని అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి నగరంలో రెండు రోజులు గడపటానికిగాను ఈ రోజు సాయంకాలమే ఇక్కడికి వచ్చారు. ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బిజయానంద్ పట్నాయక్ కూడా శ్రీ సంజీవరెడ్డి వెంటనే వచ్చారు.

ఒరిస్సాలో కాంగ్రెస్‌కు విజయం తథ్యం

ఒరిస్సా మధ్యంతర ఎన్నికలలో అన్ని స్థానాలకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి విజయం తథ్యమని అయన అన్నారు. అక్కడి ప్రజలు మిశ్రమ మంత్రివర్గం పట్ల విసుక్తి పోయారు. మిశ్రమ మంత్రి వర్గం క్రింద పరిపాలనను రుచి చూచిన ఆ ప్రజలు అవినీతి, అసమర్థతల విషయంలో కాంగ్రెస్‌పార్టీ నొక్కదానినే నిందించటం వల్ల ప్రయోజనం లేదని తెలుసు కొన్నారని అయన అన్నారు. ఇప్పుడువారు ఈ జాతీయ సంస్థ కాంగ్రెస్‌నే అధికారంలోకి తీసుకొని రాగలరని అయన విశ్వాసాన్ని ప్రకటించారు.

ఏప్రిల్ 29 వ తేదీనాడు సమావేశం కానున్న ఎన్నికల సంఘానికి ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటి ఏకగ్రీవ జాబితాను సిఫార్సు చేస్తున్నదని అయన అన్నారు ఎన్నికలకు సంబంధించినంతవరకు విభేదాలన్నీ పరిష్కార మైనాయి

ఒక సంస్థలో విభేదాలు ఉండటమనేది ప్రజాస్వామ్య లక్షణాలకు విరుద్ధమని, భిన్నాభిప్రాయానికి తావు లేకుండా చేసినట్లయితే ప్రజాస్వామ్యం నశిస్తుందని అయన అన్నారు.

యీ సందర్భంలో శ్రీ సంజీవరెడ్డి కమ్యూనిస్టుపార్టీలో శాంతియుత ప్రజాస్వామ్య పద్ధతులకు అనుకూలంగా వచ్చిన మార్పుపట్ల హర్షాన్ని ప్రకటించారు ఈ మార్పుఫలితంగా పార్టి విధానానికి సంబంధించిన విషయాలపై స్వేచ్ఛగా చర్చ జరుగుతున్నది.

"కమ్యూనిస్టుపార్టీ ఏ అంతర్జాతీయ సంఘపు విధేయత, కలిగిఉండక్కర్లేకుండా జాతీయ ప్రజాస్వామిక సంస్థగా వ్యవహరించాలని మేంకోరుతున్నాం" అని అయన అన్నారు.

వచ్చే ఎన్నికలలో శ్రీ సంజీవరెడ్డి పోటీ చేయరట

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 16

వచ్చే సాధారణ ఎన్నికలలో తాము రాష్ట్ర శాసనసభకు కాని లోకసభకు కాని పోటీపడే ప్రశ్న లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ విలేకరులతో ముచ్చటిస్తూ అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడుగా తమపదవీ కాలం 1962 వరకు ఉంటుందని. వివిధరాష్ట్ర శాసనసభలకు, పార్లమెంటుకు సుమారు నాలుగువేల మంది కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించే పనిపై పర్యవేక్షణ జరపటం దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రచారం జరపటం వంటి అనుక్తజనకమైన పని తాము చేయవలసి ఉన్నదని అయన అన్నారు.

తాము శాసన పక్షనేతగా ఎన్నికల్లో కష్టమేమి ఉండదని, అవకాశమైతే పార్లమెంటు సభ్యుడైనా తమ కోసం స్థానాన్ని ఖాళీచేసి ఇవ్వగలరని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిత్వాని వదిలేసి కాంగ్రెస్ అధ్యక్ష పదవి స్వీకరించిన తర్వాత కూడా సంజీవరెడ్డి రాష్ట్ర శాసనసభలో తమ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వకుండా ఉన్న విషయం పాఠకులకు విదితమే.

కాంగ్రెస్ ఎన్నికల పనితో తమకు తీరికలేకుండా ఉన్నందున వచ్చే వారం పశ్చిమ గోదావరి జిల్లాలోని ఉంగుటూరులో జరగనున్న సర్వోదయ సమ్మేళనానికి తాము వెళ్ళటం లేదని అయన చెప్పారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ సంజీవరెడ్డి సర్వోదయ ఉద్యమానికి రాజకీయాలతో సంబంధంలేదని, తమ పార్టి భావిస్తున్నదని, సర్వోదయ నాయకు లెవరైనా ఎన్నికలలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోటీచేయాలని అనుకొంటున్నట్టు తమకు తెలియదని అన్నారు.

శ్రీ సంజీవరెడ్డికి విమానాశ్రయంలో ఘన స్వాగతం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 16

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ రోజు ఇక్కడికి వచ్చినప్పుడు బేగంపేట విమానాశ్రయంలో ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు మాజీ మంత్రులు శ్రీయుతులు ఎ. సి. సుబ్బారెడ్డి, ఎం. వెన్నారెడ్డి, పెద్దిరెడ్డి మంచి ఇతర కాంగ్రెస్ వాదులు ఘన స్వాగతం ఇచ్చారు

ఏప్రిల్ 18వ తేదీనాడు శ్రీ సంజీవరెడ్డి ఢిల్లీకి వెళ్లగలరని తెలుస్తున్నది.

ఏప్రిల్ 20 వ తేదీనాడు ఢిల్లీ నుంచి బయల్దేరి గుజరాత్ పర్యటనకు వెడతామని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

జూన్ నెలలో సుమారు 10 రోజుల పాటు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించగలమని అయన అన్నారు.

బోనస్ కమిషన్ అధ్యక్షపదవి

న్యూఢిల్లీ ఏప్రిల్ 16

శ్రీ మెహర్‌ను బోనస్ కమిషన్ అధ్యక్షుడుగా నియమించటం పట్ల యజమానులు తమ అసంతృప్తి ఉపసంహరించుకొన్నట్లు తెలుస్తున్నది. ఆ పదవి యాన్ని పరిశీలనకు తిరిగి అప్పగించినట్లు తెలియవచ్చింది.

పోర్చుగల్ వలస ప్రాంతాల విముక్తికి చర్యలు

బాండుంగ్, ఏప్రిల్ 16

భారతదేశంలోని పోర్చుగల్ వలస ప్రాంతాలకు భారతప్రభుత్వం విమోచనను కల్పించాలని, ఆఫ్రికలో భారతప్రభుత్వానికి తమ సంపూర్ణ సహాయ సహకారాలు లభించగలవని ఆసియాఫ్రికన్ ఐక్యతా సమితి ప్రకటించింది.

పోర్చుగల్‌తో దౌత్యసంబంధాలు తెగతెంపులు చేసుకోవాలని శాంతి కాముక దేశాలకు సమితి విజ్ఞప్తిచేసినది.

సమితి ఐదురోజుల సమావేశం బిపరను నిన్నరాత్రి ఆమోదించిన 23 తీర్మానాలలో అంగోలాలో పోర్చుగల్ వలస పాలనకు వెంటనే స్వస్తి చెప్పాలన్నదికూడా ఒకటి.

53 దేశాల ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశం మనిషిని రోదసీలోకి పంపి క్షేమంగా భూమికి వాపసు తీసుకొని వచ్చినందుకు సోవియట్ యూనియన్‌ను అభినందిస్తూ సందేశం పంపాలని నిర్ణయించినది.

చౌఎన్-లై ఉను మధ్య ఏకీభావం

హాంకాంగ్, ఏప్రిల్ 16

చైనా, బర్మా దేశాలకు సంబంధించిన సమస్యలపై చైనా ప్రధాని చౌఎన్-లైతో తాము జరిపిన చర్చలలో ఉభయుల మధ్య సంపూర్ణ ఏకాభిప్రాయం కుదిరినదని బర్మా ప్రధాని ఉను అన్నట్టు సమాచారం అందినట్టు వార్త తెలిపినది.

కమ్యూనిస్టు పార్టీ మహాసభలు సమాప్తి

పార్టీ రాజకీయ కార్యక్రమానికి ఆమోదం

లుముంబానగర్, విజయవాడ, ఏప్రిల్ 16

అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ అరవమహాసభలు నేడిక్కడ ముగిశాయి. నేటి సమావేశంలో మహాసభ పార్టీ తక్షణ రాజకీయ కార్యక్రమాన్ని "ఏకగ్రీవంగా" ఆమోదించి, నూతనప్రధానకార్యదర్శిని జాతీయ సమితిని ఎన్నుకొన్నది.

పార్టీ దీర్ఘకాలిక రాజకీయ కార్యక్రమం, సంస్థనివేదిక, కిసాన్‌సభ మొదలగు ఎజెండాలోని ఇతర అనేక ముఖ్యఅంశాలను మహాసభ చర్చించి నూతన జాతీయసమితి పరిశీలనకు వదిలివేసినది.

అయితే వివాదానికి ఆస్కారంలేని ఇతర అంశాలపై గోవా, కాంగో, అల్జీరియా, ఇటీవల జరిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె మొదలగు విషయాలపై మహాసభ తీర్మానాలను ఆమోదించినది కాని ఈనాడు ప్రతి వ్యక్తినోట వినబడే ఇండియా-చైనా సరిహద్దు వివాదాన్ని మహాసభ అసలు పరిశీలించనేలేదు

పార్టి రాజకీయ తీర్మానం తుది ముసాయిదా ప్రతి తమ ముందు లేకుండా కమ్యూనిస్టు మహాసభ తీర్మానాన్ని ఆమోదించటం ఇదే మొదటిసారి.

మహాసభ మూడుముసాయిదాలను పరిశీలించినది. శ్రీ అజయ్‌ఘోష్ ఉపన్యాసంతో ప్రతిపాదించిన అధికారముసాయిదా, శ్రీ వి. టి. రణదివే ప్రతిపాదించిన ప్రత్యామ్నాయ ముసాయిదా, శ్రీ ఇ. ఎం. ఎస్ నంబూద్రిపాద్ ప్రతిపాదించిన రాజీ ముసాయిదా. నాలుగు రోజులపాటు ఈ మూడింటి పై తీవ్ర చర్చ జరిగిన తర్వాత కూడా అతివాద, మితవాదులు తమ అభిప్రాయాలను ఏమాత్రం మార్చుకోలేదు. అప్పుడు శ్రీ రణదివే అధికార తీర్మానం ముసాయిదాలో కొన్ని సవరణలతో పార్టీ కార్యదర్శి నివేదికలో భాగాలను కొన్ని చేర్చినట్లయితే తమ తీర్మానాన్ని ఉపసంహరించుకోగలమని అన్నారు మహాసభ ఇందుకు అంగీకరించినది. రణదివే, నంబూద్రిపాద్ ఉభయులు తమ తీర్మానాలను ఉపసంహరించుకొన్నారు.

ఈ అంగీకారం కుదిరినతర్వాత కూడా శ్రీ రణదివే అయన అనుచరులు అధికార తీర్మానం ముసాయిదాపై పరిశీలనను వాయిదా వేయించటానికి, శ్రీ ఘోష్ నివేదికనే తక్షణ రాజకీయ కార్యక్రమంగా ఆమోదింపజేయటానికి విపల ప్రయత్నం చేశారు.

చివరకు కొన్ని మార్పులతో మహాసభ గత శుక్రవారంనాడు రాజకీయ తీర్మానాన్ని ఆమోదించినది.

కాంగోకు భారత సైనికుల చేరవేత

1500 మందితో దారుస్సలాం నుంచి నౌక ప్రయాణం

నైరోబి, ఏప్రిల్ 16

1500 మంది భారత సైనికులను తీసుకొని "జనరల్ బ్లాక్‌ఫోర్డ్" అనే సైనిక వాహన నౌక దారుస్సలాం నుంచి కాంగోకు బయల్దేరి వెళ్లినది

విమాన సౌకర్యాలు లేనందున కొన్ని వందల మంది భారతీయ సైనికులను మాత్రమే దారుస్సలాం నుంచి విమానాలలో తీసుకుపోగలిగారు ఈ నౌక కాంగోలోని మాటాడీ ఓడరేవుకు ఉత్తర దిశలోని లాగోస్ రేవుకు వెళ్లగలదని తెలుస్తున్నది.

నాగపూర్, ఏప్రిల్ 16

పూహద్ పరిపాలకసంఘ ఎన్నికలలో నాగ విదర్భ ఆందోళన సమితికి 16 సానాలలో నుంచి 14 స్థానాలు లభించినవి.

పార్టీ కార్యదర్శిగా తిరిగి అజయ్ ఘోష్

జాతీయ మండలికి కూడా ఏకగ్రీవంగా ఎన్నికలు

లుముంబానగర్, ఏప్రిల్ 16

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శిగా తిరిగి అజయ్ ఘోష్‌నేడిక్కడ ఎన్నికయ్యారు.

కార్యదర్శి ఎన్నికలో పదిరోజులుగా యిక్కడ జరుగుతూవున్న అరవ అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ మహాసభలు సమాప్తమైనాయి.

కార్యదర్శి ఎన్నికకు ముందు రాజీగా 110 మంది సభ్యులతో ఏకగ్రీవంగా పార్టీ జాతీయ మండలిని ఎన్నుకున్నారు. ఈ నూతనంగా ఎన్నికైన జాతీయ మండలి తిరిగి శ్రీ అజయ్‌ఘోష్‌నే పార్టీ కార్యదర్శిగా ఎన్నుకొన్నది.

జాతీయ మండలిలో కమ్యూనిస్టు పార్టీ అగ్రశ్రేణి నాయకులందరికీ, పాతమండలిలో సభ్యులుగా ఉన్నవారిలో నూటికి 90 మందికి స్థానం లభించింది.

వారిలో ప్రముఖులపేర్లు ఇవి: శ్రీ అజయ్‌ఘోష్ (ప్రధాన కార్యదర్శి), శ్రీ ఎస్. ఎ. డాంగే, శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, శ్రీ బి. టి. రణదివే, శ్రీ పి. సి. జోషి, శ్రీ ఎం. బసవపున్నయ్య, శ్రీ జెడ్. ఎ అహమద్, శ్రీ ఎ కె గోపాలన్, శ్రీ భూపేష్ గుప్త, హజ్రాబేగం రమేష్, చంద్ర జగజీత్ సింగ్ల్యాల్‌పూరి, రేణు చక్రవర్తి, నజ్జన్ జకీర్.

జాతీయ మండలిలో రాష్ట్ర ప్రతినిధులు 15 మంది ఉన్నారు. వారిలో ప్రముఖులు: శ్రీయుతులు పి. సుందరయ్య, చండ్ర రాజేశ్వరరావు, రాపా నారాయణరెడ్డి, టి. నాగిరెడ్డి.

మండలి సభ్యులలో సుమారు 50 మంది మితవాదులు, 40 మంది అతివాదులు. తక్కినవారు మధ్యే మార్గవాదులు ఉన్నట్టు తెలుస్తున్నది.

వెంటనే పార్లమెంట్ సమావేశం. విదేశీయుల నిష్క్రమణ

కాంగో సమస్యపై ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశ తీర్మానం

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 16

వెన్నెంటనే, ఎలాంటి కాలవిలంబన లేకుండా కాంగో పార్లమెంటును సమావేశపరచాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశం గతరాత్రి తీర్మానించింది.

కాంగోలో రాజీ పరిష్కారానికి కొత్తగా రాజీ సంఘాన్ని గూడ ఏర్పాటు చేయాలని సమితి తీర్మానించింది.

కాంగోలోని నిర్బంధితులైవున్న రాజకీయ నాయకులందరినీ విడుదల చేయాలనీ, సమితి సంరక్షకత్వంలో పార్లమెంటు సమావేశం జరపాలనీ, రాజీ సాధనా సంఘాన్ని ఏర్పాటు గురు సభ్యులతో ఏర్పాటు చేయాలనీ ఆఫ్రికా, ఆసియా రాజ్యాల ప్రతిపాదన 60-16 ఓటుతో నెగ్గింది. 23 దేశాలు యీ తీర్మానంపై ఎటూ ఓటు చేయలేదు.

ఈ తీర్మానం ఆమోదించబడిన 21 రోజులలో కాంగో పార్లమెంటు పని ప్రారంభం కావాలన్న సోవియటు సవరణ 58-29 ఓటతో వీగిపోయింది. ఈ సవరణపట్ల 17 గురు తటస్థంగా వున్నారు.

లుముంబా, అయన అనుయాయుల హత్యాభియోగాన్ని విచారించేందుకు నలుగురు సభ్యులతో విచారణ సంఘాన్ని నియమిస్తూ, యీ విచారణ సంఘం వెంటనే పని ప్రారంభించాలనే తీర్మానం 45:3 ఓటతో నెగ్గింది. అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్‌లతోసహా 49 దేశాలు యీ తీర్మానం తటస్థంగా వున్నాయి.

ఒక్క సమితి సైన్యాలు తప్ప, కాంగోలోనిని బెల్జియన్ సైనికులు యితర విదేశీ సైనికులు, రాజకీయ సలహాదారులు నిష్క్రమించాలని సమితి ఘనరుద్ఘాటించింది. ఐతే యీ విదేశీ నిర్గమనానికి 21 రోజుల కాలపరిమితి నిర్ణయించాలన్న ఆఫ్రో-ఆసియా ప్రతిపాదనను మాత్రం సర్వసభ్య సమావేశం అంగీకరించలేదు.

ఈ ఆఫ్రో-ఆసియా రాజ్యాల ప్రతిపాదనకు అనుకూలంగా 36 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఆ ప్రతిపాదనకు వ్యతిరేకంగా 40 ఓట్లు వచ్చాయి. 23 ప్రతినిధి వర్గాలు యీప్రతిపాదనపై ఎటూ ఓటు చేయకుండా తటస్థంగా ఉన్నాయి.

ప్రధానమైన రాజకీయ ప్రతిపాదనలు నెగ్గాలంటే మూడింట రెండు వంతుల మెజారిటితో ఆ ప్రతిపాదనలు ఆమోదింపబడాలి. కావున యీ ఆఫ్రో-ఆసియా ప్రతిపాదన మాత్రం వీగిపోయినట్లయింది.

ఇతర ఆఫ్రో-ఆసియా ప్రతిపాదనలన్నీ, కొద్దిపాటి సవరణలతో నెగ్గాయి. ఆ ప్రతిపాదనలకు అనుకూలంగా 62 ఓట్లు ప్రతికూలంగా 5 ఓటు వచ్చాయి. 32 ప్రతినిధి వర్గాలు తటస్థంగా ఉన్నాయి.

ఈ తీర్మానాలు ఆమోదించిన మీదట సోమవారం రాత్రి 8 గంటలకు సర్వసభ్య సమావేశం వాయిదా పడింది.

కాంగోనాయకుల సమావేశం

బ్రసెల్స్, ఏప్రిల్ 16

కాంగో ప్రభుత్వ అధికారులు అనధికార ప్రముఖుల సంయుక్త సమావేశాన్ని కామినాలో కాంగో ప్రధాని జోసెఫ్‌ఇలియో 20 తేదీన ఏర్పాటు చేశారు. ఇటీవల మలగాసీలో కాంగో నాయకుల సమావేశంలో నిర్ణయాలకు సంబంధించిన కొన్నిస్పష్టీకరణలు గురించి ఆ సమావేశంలో చర్చ జరుగుతుందని అధికార కాంగో వార్త సంస్థ ప్రకటించింది.

కామినాలో జరిగే సమావేశం రాష్ట్రాల అధిపతుల సమావేశం కాదని కూడ ఆ ప్రకటన స్పష్టపరచింది.

వ్యోమయాన వ్యయం

లండన్, ఏప్రిల్ 16

వ్యోమయాన పరిశోధనలకు రష్యా సాలీనా 150 కోట్ల పౌనుండ్ల వ్యయం చేస్తున్నది. అమెరికాలో ఒక్కొక్క మానవ వ్యోమయాన ప్రయత్నానికి 13 కోటి 50 లక్షల పౌనుల వ్యయ మౌతున్నది.

క్యూబాకు రష్యా మద్దతు

సమితి రాజకీయ సంఘంలో వాలెరిన్ జోరిన్ ప్రకటన

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 15

క్యూబాకు ఎలాంటి సహాయం కావాలన్న తోడ్పడడానికి రష్యావం సిద్ధంగా ఉన్నదని నిన్నటిదినం సమితి ప్రధాన రాజకీయ సంఘంలో సోవియట్ ప్రతినిధి వాలెరియన్ జోరిన్ స్పష్టంగా ప్రకటించాడు,

క్యూబాపై జరిగిన విమాన దాడులను పురస్కరించుకుని, క్యూబా విదేశాంగమంత్రి గావించిన ప్రత్యారోపణపై జరిగిన చర్చ సందర్భంలో సోవియట్ ప్రతినిధి పై విధంగా ప్రకటించాడు

అమెరికా ప్రతినిధి అడాయిస్టీవెన్సన్ మాట్లాడుతూ, "కాస్ట్రోరాక్షస పాలనను ప్రతిఘటిస్తున్నందుకు, తిరుగుబాటు బాదుల విమానాలు రెండు ప్లారిడాలో దిగినట్లు ప్రకటించాడు.

నిన్నటి విమాన దాడులన్నీ అమెరికా ప్రేరితమేనని క్యూబా విదేశాంగ మంత్రి ఆరోపిస్తూ, గత సంవత్సర కాలంగా, అమెరికన్ సామ్రాజ్యవాదులు సమితి ప్రణాళికను, అంతర్జాతీయ నీతి, న్యాయాలను అపహాస్యం చేస్తూ, క్యూబా పటి శత్రుభావంతో వ్యవహరిస్తున్నారని, యీ విమాన దాడులన్నీ "అమెరికా దండయాత్ర"కు నాంది ప్రస్తావనేనని అయన విమర్శించారు.

క్యూబాతోగల విభేదాలను పరిష్కరించుకొనేందుకు అమెరికా బల ప్రయోగానికి దిగిందని విమర్శించాడు.

దేశవ్యాప్తంగా శోకం

హవానా, క్యూబా, ఏప్రిల్ 16

నిన్నటి వైమానిక దాడులలో మరణించిన ఏడుగురి మృతదేహాలకు నేడు వందలాది మంది క్యూబా ప్రజలు దర్శించారు.

చనిపోయిన ఏడుగురిలో నలుగురిని ఇంతవరకు గుర్తించలేదు. వారి మృతదేహాలకు ఖననసంస్కారం జరిగేవరకు దేశమంతటా శోకసమయంగా పరిగణించాలని అధ్యక్షుడు అస్వాల్డో డార్టికోస్ ఉత్తర్వు చేశారు.

జాతీయ సమైక్యతా సాధనకు తోడ్పాటు

కార్మికులకు శ్రీమతి ఇందిరాగాంధీ ఉద్బోధ: ఐ.ఎన్.టి.యు.సి. మహాసభలు ప్రారంభం

యమునానగర్, ఏప్రిల్ 16

ఉత్పత్తిని వృద్ధిపరచి, జాతీయ సమైక్యతను బలపరచటంలో తోడ్పడాలని కార్మికతరగతిని శ్రీమతి ఇందిరాగాంధి నేడు కోరారు.

ఐ. ఎన్. టి యు సి. 12వ మహాసభకు ప్రారంభోత్సవం చేస్తున్న శ్రీమతి ఇందిరాగాంధి, భవిష్యత్తులో జాతి సుఖంగా ఉండాలంటే అదిపొలాలలోను, ఫ్యాక్టరీలలోను, ఇతర సంస్థలలోను పనిచేసే కార్మికులపై ఆధారపడి ఉంటుందని అన్నారు.

జాతీయ సమైక్యతను కాపాడటంలో కూడా కార్మికులు తోడ్పడాలని ఆమె అన్నారు.

ఈ సమావేశానికి హాజరైనవారిలో పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్. ఇతరమంత్రులు విదేశ కార్మిక సంఘాలైన ఐ. ఎల్. ఒ., ఐ. ఎఫ్ ఎల్., సి. ఐ. ఒ. ప్రతినిధులు కూడా ఉన్నారు.

దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి సుమారు రెండు వేలమంది ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు.

కార్మికులు అశాంతిపడనీ లభించవలదనటం నిజమేనని అయితే పదేళ్ళ క్రితం దేశం ఉన్న పరిస్థితిని. ఈ నాటి పరిస్థితిని పోల్చి చూచుకొన్నట్లయితే భేదం బోధపడగలదని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

గతదశాబ్దంలో భారతదేశం చాలా అభివృద్ధిని సాధించినదన్నారు.

కేంద్ర కార్మిక ఉపమంత్రి శ్రీ అబిద్‌అలీ, పంజాబ్ ముఖ్యమంత్రి

(మిగతా 2 వ పేజీలో)

ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల లఘు పరిశ్రమలకు దెబ్బ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 16

విద్యుత్సౌకర్యాలు లేక ముడి సరుకు సరఫరాలు సక్రమంగా లేక రాష్ట్రంలో లఘు పరిశ్రమలు తీవ్రపరిస్థితిని ఎదుర్కొంటున్నాయని లఘుపారిశ్రామికుల సంస్థ ప్రతినిధి ఒకరు అన్నారు.

ఈరోజు ఉదయం ఇక్కడ విలేకరులతో ముచ్చటిస్తూ అయన లఘుపారిశ్రామికులు బాగా స్థిరపడి, రాష్ట్రేతర ప్రాంతాల వారి పోటికి తట్టుకొనటానికి గాను వారికి అవసరమయ్యే సౌకర్యాలపట్ల ప్రభుత్వశాఖల వారు తగినంత శ్రద్ధ చూపడంలేదని అన్నారు.

ప్రభుత్వఅవసరాలకోసం వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు రాష్ట్రంలోని పరిశ్రమలకు 10శాతం ప్రాధాన్యం ఇవ్వాలన్నప్రభుత్వ విభాగాన్ని అధికారులు పాటించటంలేదని అయన ఆరోపించారు.

ఇక ముడి పదార్థాల సరఫరా విషయంలో 8 గంటలు పనిచేసే పూర్తి విద్యుకు అవసరమైనంత ముడి సరుకును సరఫరా చేయాలని ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించినదని అయన అన్నారు. అయితే ప్రభుత్వం ఈ సూత్రాన్ని ఆచరణలో పెట్టడం లేదన్నారు

ఏప్రిల్ 21 వ తేదీనుంచి రెండు రోజులపాటు నగరంలో జరిగే లఘుపారిశ్రామికుల సమావేశం తమ ఇబ్బందులను వెల్లడించగలదని, ఆ సమావేశంలో పరిశ్రమ పరిస్థితిని బాగుపరచటానికి అనేక ముఖ్యమైన నిర్ణయాలు గైకొనబడగలవని ఆశిస్తున్నామని అయన అన్నారు.

లఘుపారిశ్రామిక సంస్థలలో తయారయ్యే సరుకులకు ప్రభుత్వం ప్రమాణాలు నిర్ణయించి, ఆ ప్రమాణాలకు అనుగుణ్యంగా ఉన్న సరుకులకు కొనుగోలు విషయంలో పూర్తి ప్రాధాన్యత నివ్వాలని అయన సూచించారు.

సమావేశానికి సుమారు 500మంది ప్రతినిధులు రాగలరని ఆశిస్తున్నారు. కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ మనుభాయి షా సమావేశాన్ని ప్రారంభిస్తారు.

మీ పిలలకు పోలియోవ్యాధి రాకుండా జాగ్రత్త తీసుకున్నారా ?

లేని పక్షంలో మీ డాక్టరును వేడి సంప్రదించండి

సాక్ పోలియో మందు

ఆర్. ఐ. టి. హ్యూమన్ గమ్మా గ్లోబులిన్

—: దొరుకుచోటు :—

సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్

రామగోపాల్ బిల్డింగ్, విజయవాడ.

గణేశ్ మెడికల్ హాల్

సుల్తాన్‌బజార్, హైదరాబాదు.

శ్రీపద్మనాభ మెడికల్ స్టోర్స్

బ్రాడీపేట్ రోడ్, గుంటూరు.

డాక్టర్ సాహిబ్‌సింగ్ అండ్ సన్స్

మౌంట్ రోడ్, మద్రాసు.

భారతదేశంలో సోల్ ఏజంటు

డెక్కన్ కార్పొరేషన్

44, కోవెసిజీఇంజీనీర్ స్ట్రీట్, బొంబాయి-1

భారత భూభాగంలో పాకిస్తానీయుల సర్వే

కలకత్తా, ఏప్రిల్ 16.

ముర్షిదాబాద్ జిల్లా, గదగరి గ్రామాన్ని సర్వేచేయటానికి 4 గురు పాకిస్తానీ సర్వేయర్లూ, ఇద్దరు పోలీసు కానిస్టేబిల్స్ సరిహద్దుల్ని దాటి పని ప్రారంభించారని, ఇంతలో మన సరిహద్దు పోలీసుదళం ఈ విషయం తెలుసుకుని అక్కడికి వచ్చేసరికల్లా, రెండు పడవలమీద తప్పించుకు పారిపోయారని తెలుస్తున్నది.

ఈ నెల 11న జరిగిన ఈసంఘటనను గురించి జలంగీ పోలీసుస్టేషన్ అధికారు ఇక్కడికి సమాచారం పంపారు.

ఇలాంటి సంఘటనలు తరచూ జరగటం పరిపాటి అయిపోయింది.

మిశ్రమ మంత్రివర్గంలో విభేదాలు లేవట

కేరళ నాయకుల ప్రకటన

త్రిచూర్ ఏప్రిల్ 16

కేరళలో కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు, ముస్లింలీగ్ పరాలమధ్య ఎటువంటి అభిప్రాయభేదాలు లేవని అ మూడుపార్టీల నాయకులు నిన్న పునరుద్ఘాటించారు. స్వార్థపరులైన వారు ఈ విభేదాలగురించి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని వారన్నారు.

క్షయరోగ నిర్మూలనకు ప్రజల జీవనప్రమాణాల అభివృద్ధి

డాక్టర్ రాధాకృష్ణ ఉద్బోధ

కలకత్తా, ఏప్రిల్ 16

భయంకరమైన క్షయ రోగాన్ని సంపూర్ణంగా నిర్మూలించటానికి ప్రజల జీవన ప్రమాణాలను అభివృద్ధి పరచటం అవసరమని ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేడిక్కడ అన్నారు.

బెంగాల్ క్షయ నివారణ సంఘ భవనానికి శంఖుస్థాపనం ప్రారంభోత్సవం జరపటానికి గాను ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ డాక్టర్ రాధాకృష్ణ పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశం ప్రజల జీవన ప్రమాణాలను వృద్ధి పరచటానికి చర్యలు గైకొంటూన్నదని అయినప్పటికి ఇంకా ప్రజల కష్టాలు పూర్తిగా తీరలేదని అన్నారు.

తష్కెంట్‌లో టాగోర్ చలన చిత్ర నిర్మాణం

మాస్కో, ఏప్రిల్ 16

రవీంద్రనాథ్ టాగోర్ శత జయంత్యుత్సవ సందర్భంగా మాస్కోలో ఆయన జీవితాన్ని చిత్రించే ఒక చలన చిత్రం తయారుచేయబడింది. ఈ చిత్రం బాలనరకు ఆయన మాతృదేశంలో తీయబడింది, చిత్ర నిర్మాతలు టాగోర్ స్వహస్తంలో ఉన్న గ్రంథాలను ఆయన ఛాయా చిత్రాలను, డాక్యుమెంటరీలను ఉపయోగించుకొన్నారు.

గిరిపేట పాఠశాల వార్షికోత్సవం

తిరుపతి, ఏప్రిల్ 16

చిత్తూరు పురపాలక సంఘ గిరింపేట మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవం గత అదివారం జరిగింది. ఉదయం, పాఠశాల బాలబాలికలచే తయారు చేయబడిన వివిధ వస్తు సముదాయ ప్రదర్శనశాలను జిలా ఆరోగ్య శాఖోద్యోగి డాక్టరు వి. ఎల్ నరసింహం ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. వి. కోదండ రెడ్డి స్వాగతం చెప్పాడు. జిల్లాపౌర సంబంధాల శాఖోద్యోగి శ్రీ ఎస్ దొరస్వామిరెడ్డి ఉపన్యసిస్తూ, విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రశంసించి, భావి కాలపు భారతావని భవిష్యత్తును పరిపూర్ణత సందించడానికి కంకణం కట్టుకోవాలన్నారు. శ్రీ నరసింహం మాట్లాడుతూ, ఇలాంటి ప్రదర్శనశాలను జిలాస్థాయిలో యేర్పాటయ్యే పోటీల్లో పాల్గొనాలన్నారు.

సాయంకాలం యేర్పాటైన సభకు తిరుపతి వేంకటేశ్వర విశ్వవిద్యాలయ కళాశాల. ఆంధ్రోపన్యాసకులు శ్రీ జీ రెడ్డి చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ కోదండరెడ్డి వార్షిక నివేదికను సమర్పిస్తూ పాఠశాలకు ప్రహారీ గోడను నిర్మించాలనియు, విద్యార్థులకు త్రాగునీటి వసతులను కల్పించాలనియు, ప్రస్తుతం స్థలాభావం వలన ప్రాథమిక పాఠశాలను మరొక చోటికి మార్చాలనియు కోరారు.

చిత్తూరు "ఆంధ్రప్రభ" సహాయ సంపాదకుడు శ్రీ జి. కృష్ణ విద్యార్థుల్లో, పెద్దల్లో క్రమశిక్షణ అలవాటు కావడం యెంతైనా అవసరమన్నారు. శ్రీయుతులు బార్లీబాబు కె. రామకృష్ణ వినోదకార్యక్రమాలను ఆకర్షణీయంగా నిర్వహించారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. రాజేంద్ర బహుమతి ప్రదానం చేశారు. సహోపాధ్యాయుడు శ్రీ కె. రెడ్డెప్పరెడ్డి వందన సమర్పణ చేశారు.

రాష్ట్రానికి ప్రత్యేక రైల్వే మండలం

:(0):

కేంద్రం వైఖరిపై ఆర్థిక మంత్రి శ్రీ కాసుబ్రహ్మానంద రెడ్డి విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 16

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే మండలాన్ని ఏర్పాటు చేయాలని అన్ని స్థాయిలలోను రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిసార్లు రాయబారాలు జరిపినప్పటికీ చర్య గైకొనకపోవడం కేంద్ర ప్రభుత్వ వైఖరిని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తీవ్రంగా విమర్శించారు.

కాచిగూడ సంక్షేమ కేంద్రంలో నిన్న రాత్రి రైల్వే స్థానోత్సవాలలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి రాష్ట్ర ప్రభుత్వం భారీ పారిశ్రామిక కార్యక్రమాన్ని తలపెట్టినదని, అందుకు రైల్వే సౌకర్యాలు బాగా అభివృద్ధి చెందటం ఎంతో అవసరమని అన్నారు. ఈ విషయంపై వెంటనే పరిశీలన జరిపి రాష్ట్రానికి ప్రత్యేక రైల్వే మండలాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

డివిజనల్ సిబ్బంది అధికారి శ్రీ ఆర్. పి. సింగ్ సమావేశానికి అధ్యక్షత వహించారు. సమే మ కేంద్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పి కృష్ణారావు అతిథులకు స్వాగతం చెప్పారు.

కాచిగూడ రైల్వే స్టేషన్ మాస్టర్ శ్రీ జి. ఎస్. పద్మనాభన్ కృతజ్ఞతలు తెలిపారు. వినోద కార్యక్రమంకూడా ఏర్పాటు చేయబడినది.

పొగాకు మిల్లు కార్మికుల సాధారణ సమావేశం

విజయవాడ, ఏప్రిల్ 16

కృష్ణా జిల్లా వెంకటనారాయణ పొగాకు మిల్లు కార్మిక సంఘ సాధారణ సమావేశం శ్రీ చెరుకూరి మల్లారావు అధ్యక్షతన జరిగింది. పురుషులకన్నా స్త్రీ కార్మికులు యీ సభకు ఎక్కువ మంది విచ్చారు.

శ్రీ బొప్పవరపు ప్రసంగిస్తూ జాతీయ కార్మిక సంస్థ ఆశయాలను వివరించి, ప్రతి ఏటా కార్మికులు సమావేశమై తమ కోర్కెలను యజమానులకు తెలియ చేస్తుండాలని సలహా ఇచ్చారు.

మెడిచల్ సమితి

హైదరాబాద్, ఏప్రిల్ 16

మెడిచల్‌బ్లాకు పంచాయతీ సమితి అధ్యక్షుడుగా గొడపల్లికి చెందిన శ్రీ ఎస్. వెంకటరామారెడ్డి ఎన్నికైనాడు ఆయనతో పోటీచేసిన రావలకోల్ వెంకటరామారెడ్డి రెండుఓట్లు తేడాతో ఓడిపోయారు.

మెడిచల్ పంచాయితీ సమితి ఏర్పడిన తర్వాత తొలి అధ్యక్షుడుగా శ్రీ ఎస్. వెంకటరామారెడ్డి పని చేశారు. అతర్వాత రావలకోల్ వెంకటరామారెడ్డి అధ్యక్షులయ్యారు ఇప్పుడు మళ్లీ ఎస్. వెంకటరామారెడ్డి ఎన్నికైనారు.

ప్రపంచ ఆరోగ్య దినం

మచిలీపట్నం, ఏప్రిల్ 15

ఈ నెల 8 న, పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ యస్. వి. గోపాలరావు అధ్యక్షతన మచిలీపట్నం ఇంగ్లీషు పాలెంలో శ్రీ శశు సంక్షేమ కేంద్రం వద్ద "ప్రపంచ ఆరోగ్యదిన" 14 వ వార్షికోత్సవంజయప్రదంగాజరిగింది.

శ్రీ యమ్. బాలచంద్రరావు రైలు, రోడ్డు, విమాన, పడవల ప్రయాణాల్లో జరిగే అపాయాలను, వాటి నివారణా విధానాలనూ గురించి సభలో ప్రసంగించారు. ఈ ఉత్సవాలు పట్టణ పాలక సంఘం, జిల్లా ఆరోగ్యశాఖల ఆధ్వర్యాన నిర్వహింపబడినవి. సభలో సర్వశ్రీ ఎస్ ఎమ్. మూర్తేజా, కె. నరసింహారావు, యమ్. బాలచంద్రారావు, ప్రభృతులు పాల్గొన్నారు.

పురపాలక సంఘ ఆరోగ్య శాఖాధికారి శ్రీ వి. వి. రామమోహనరావు గారు సభా కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించారు. సభానంతరం ఆరోగ్య శాఖోద్యోగులు మూర్తి గుంటలను బాగుచేసే కార్యక్రమానికి ప్రారంభించారు.

సభకు ముందుగా నర్సులు, ఉపాధ్యాయులు, బాలబాలికలతో గూడిన ఊరేగింపు, పురవీధులకు శోభస్తూ, మెల్లగా ప్రభుత్వ అనుపత్రి భవనానికి చేరుకున్నది. ఊరేగింపులోని వారు అపాయాలని నివారణకు మార్గాలను సూచించే బొమ్మలు, హస్తాలు వ్రాసివున్న అట్టలను ధరించారు.

సాయంత్రం బహిరంగసభలో పురపాలక సంఘోద్యాన వనంలో జరిగింది డా. టి. అచ్యుతరామయ్య (శాసన సభ్యులు) అధ్యక్షత వహించారు.

శ్రీ చిట్టా బొల్లకృష్ణశాస్త్రి "ప్రపంచ ఆరోగ్య సంఘం" యు యస్. ఇ యస్ సిఓలు ప్రపంచానికి చేస్తున్న సేవను ప్రశంసించారు. జిల్లా ఆరోగ్య శాఖాధికారి డా. టి. నారాయణరెడ్డి, ఇతర దేశాల్లో అకస్మాత్తుగా అపాయాలు జరగకుండా ఎటువంటి జాగ్రత్త తీసుకుంటున్నారో వివరించి, మన దేశంలో కూడా వాటిని అనుసరించాల్సిన అవసరాన్ని విశదీకరించారు. డా. రామమోహనరావు గారి వందనాల్తో సభ ముగిసింది.

రాజస్థాన్ కాలువ ప్రాముఖ్యం

కేంద్రమంత్రి వివరణ

పిరోజ్‌పూర్, ఏప్రిల్ 16

రాజస్థాన్‌కాలువ రాజస్థాన్ ఆర్థిక వ్యవస్థకే కాక భారతదేశమంతటి ఆర్థిక వ్యవస్థనే మార్చివేయగలదని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ హాఫిజ్ మహమ్మద్ ఇబ్రాహీం నేడు అన్నారు.

రాజస్థాన్ కాలువ ప్రాజెక్టు ఇంజినీర్ ప్రథమ సమ్మేళనానికి ప్రారంభోత్సవంచేస్తున్న మంత్రి ఈ కాలువ బహుశా ప్రపంచంలోకెల్లా పెద్దదాటిలో ఒకటని, నిర్మాణం పూర్తి అయినతర్వాత యేటా సుమారు 25లక్షల టన్నుల ఆహారధాన్యాలను ఉత్పత్తిచేయగలదని అన్నారు.

వర్కింగ్ జర్నలిస్టుల మహాసభలు

తిరువేంద్రం, ఏప్రిల్ 16

భారత్ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య తొమ్మిదవ వార్షిక మహాసభలు మే 19 నుంచి 22 వరకు తిరువేంద్రంలో జరుగుతాయి.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం మహాసభలను కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి ప్రారంభిస్తారు.

నాలుగు రోజులపాటు జరిగే ఈ మహాసభలకు దేశంలోని అన్ని ప్రాంతాలనుంటి ప్రతినిధులు రావటమే కాక పత్రికా జర్నలిస్టులపరంగా సమస్యలూ పరిశీలనలు కూడా వస్తారని ఆశిస్తున్నారు.

ఈ సందర్భంలో కేరళ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్‌వారు ఒక జర్నలిస్టుల వసతిగృహాన్ని నిర్మించి దానికి ఇటీవల మృతి నొందిన ప్రముఖ జర్నలిస్టు కేరళ కేసరి బాలకృష్ణపిళ్లై పేరు పెట్టడానికి సంకల్పించారు. ఈ వసతి గృహానికి మహా సభల సందర్భంలో శంకుస్థాపన జరుగుతుంది.

బస్సుతోడీకొని సైకిలు ప్రయాణీకుని మృతి

(ఆంధ్రభూమి ,విలేకరి)

ఏలూరు ఏప్రిల్ 16

సైకిలుమీద వెళ్తున్న ఒక వ్యక్తి బస్సును ఢీకొనడంవల్ల తణుకు అనుపత్రిలో చేర్చబడిన పిమ్మట మరణించాడు.

గుండుగొలను ప్రాంతంలో తాడుతో అవును తోలుకొని వెళ్తున్న ఒక వ్యక్తి మీదనుంచి లారీవెళ్ళిపోయింది. అక్కడికక్కడే ఆ పిల్లవాడు మృతి చెందాడు.

మొన్న 11వ తేదీన తాడేపల్లిగూడెం-తణుకు రోడ్డుపైన ఒక స్త్రీని లారి గుద్దుకొనడంవల్ల అమె ప్రాణాలు విడిచింది.

ఇవన్నీ ఇప్పటికి నెల లోపుగా సంభవించాయి దగ్గులూరుకు చెందిన తోలేటి సూరన్న నిగలకోసం తన ఉంపుడుకత్తెను చంపి, శవాన్ని ఒక చెరువులో పడవేశాడు.

ధర్మాజీలూడెంలో కిటికీతువలను వొంచి దొంగలు లోన ప్రవేశించి ఒక ఇంట్లోనుంచి 14 వందల రూపాయల వస్తువులు దొంగిలించారు.

తణుకు సమీపంలో 5వేల రూపాయలు విలువగల వస్తువులు కన్నం త్రవ్వి దొంగలు దోచుకొనిపోయారు

ఏలూరు 2 టౌన్ ప్రాంతంలో రెండువేల రూపాయల విలువగల వస్తువులు గోడకు కన్నం త్రవ్వి, దొంగిలించుకొని పారిపోయారు.

కాక్స్‌లో ఈ నెలలో జరిగిన మిరల్ రిఆర్మమెంట్ సమావేశంలో కామన్వెల్త్ దేశాలనుంచి పలువురు ప్రతినిధులు వాల్గొన్నారు. పై చిత్రంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అరశాస్త్రాచార్యులుగా పనిచేస్తున్న శ్రీ ఆర్. వైత్యేశ్వరన్‌ను, వెస్ట్ ఇండీస్ క్రికెట్ ఆటగాడు కోన్రాడ్ హంట్‌ను చూడవచ్చు

నాగార్జున సాగర్ కాలువల పని

పబ్లిక్ వర్క్స్‌మంత్రి పరిశీలన

నస్పరావుపేట, ఏప్రిల్ 16

పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి శ్రీ ఆలూరి సత్యనారాయణరాజు సతీ సమేతంగా యీ నెల 9వ తేదీన చిలకలూరిపేట్ నుండి బయలుదేరి నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఏరియాను పరిశీలిస్తూ నరసరావుపేట మీదుగా వెళ్లుచూ దేవవరంవద్ద నెం॥ 10 బ్రాంచి కాలువ 3/4 మైలువద్ద త్రవ్వకం పనిచేయు ఎక్స్‌కవేటర్ 5 డబ్లియు వాకింగ్ డ్రాగ్‌లైన్ అను యంత్రమునకు ప్రారంభోత్సవము జరిపారు.

మంత్రిగారికి మొదట నాగార్జున సాగర్ కెనాల్స్ చీఫ్ యింజనీర్ శ్రీ జి. ఎ. నరసింహారావు, రైట్ కెనాల్స్ సూపరింటెండెంటు యింజనీయర్లు శ్రీ యస్. వి. చలపతిరావు, శ్రీ వాసిరెడ్డి సూర్యనారాయణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్లు శ్రీయుతులు భాగవతుల గోపాల కృష్ణమూర్తి. ఎస్. కె. యస్. మాస్టేన్, పి. కృష్ణమరాజు, ఆర్. యస్. శ్రీరామమూర్తి. యి. ప్లాట్, అసిస్టెంట్ ఇంజనీర్ రంగనాయకులు తదితర ప్రాజెక్టు ఇంజనీర్లు, ఉద్యోగులు, ప్రజలు స్వాగతమిచ్చారు.

ఎక్స్‌కవేటరును గురించి చీఫ్ ఇంజనీరు శ్రీ జి. ఎ. నరసింహారావు మాట్లాడుతూ ఈ యంత్రాన్ని రీడబ్ల్యు డ్రాగ్‌లైన్‌అనిపిలుస్తారనీ, దాని బరువు 170 టన్నులనీ చెప్పారు. ఇది 120 అడుగుల బూము 860 హార్స్ పవర్ గల ఈ యంత్రం 8 నిమిషముల కాలములో 5 ఘన గజములు మన్ను త్రవ్వి బయట పోస్తుంది. రోజుకు వెయ్యిమంది కూలీలు చేసే పనిని 8 గంటలలో ఈ యంత్రం చేస్తుంది అన్నారు.

శ్రీ నరసింహారావు ఇంకా ఇలా అన్నారు: నాగార్జున సాగర్ నీరు 1964-65 నాటికి సాగుకు సంపరా చేయాలంటే మొత్తం పదివేల మైళ్ళ కాలువలు ముప్పైవేల మైళ్ళ బోదెలు త్రవ్వవలసి ఉంది. రోజుకు యాభై వేలమంది కార్మికులు పని చేసినా తరుగని పనియిది. ప్రాజెక్టు త్వరితగతిని పూర్తిచేయాలనే సంకల్పంతో కాలువల త్రవ్వకాన్ని అయా ప్రాంతాల్లోనిలిబర్ కాంట్రాక్ట్ సొసైటిలకు పంచాయతీ అధ్యక్షులకు, స్థానిక కంట్రాక్టర్లకు ఇస్తున్నాము ఈ ఎక్స్‌కవేటరులాంటివి మన దేశంలో మూడు మాత్రమే ఉన్నవి." అన్నారు.

మంత్రిగారు ఎక్స్‌కవేటరు పని చేయు విధం చూచి దానికి "నవాబ్ బాహు" అని నామకరణం చేశారు. తర్వాత మంత్రిగారు అక్కడ పని చేస్తున్న ప్రాజెక్టు ఉద్యోగులను గూర్చి ఉపన్యసిస్తూ ఇలా అన్నారు. "మీరు పొలాలలో ఎట్టి వసతులు లేకపోయినా కష్టించి పనిచేస్తున్నారు మీ కృషి ప్రశంసనీయము. భావి తరాలకోసం, దేశంకోసం మీరు పని చేస్తున్నారు. దేశభక్తితో మీరీ కృషిని కొనసాగించాలని కోరుతున్నాను దేశ నిర్మాణ కార్యక్రమంలో ఉన్నతాధికారులతో పాటు చిన్నతరగతి కార్మికులు సైతం చేస్తున్న కృషి సమానమే. మీ ఇబ్బందులిమన్నా ఉంటే మాకు తెలియజేస్తే తొలగించగలం సమధికోత్సాహంతో కృషిచేసి ప్రకాలంలో ప్రాజెక్టుపని పూర్తిచేసి అపార ధాన్యముల ఉత్పత్తికి కృషిచేస్తారని ఆశిస్తున్నాను. లైహెంద్"అన్నారు.

అచ్చటినుండిబయలుదేరి మంత్రి 49/5 మైలు నుండి డామ్ సైట్ వరకు కుడి కాలవమీద జరిగే త్రవ్వకాలను చూస్తూ దారిలో బుగ్గవాగు రిజర్వాయరు వద్దఆగి అక్కడి లోడర్, డంపర్ మొదలైన యంత్రాలు పని చేయు విధానం చూచారు. రిజర్వాయర్ వివరాలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ అర్. యల్. రాజుగారు మంత్రిగార్కి వివరించారు.

తర్వాత మంత్రిగారు చందావంక, అక్కడిక్ తాళ్ళపల్లి అండర్ టన్నల్‌ను పరిశీలించి కుడికాలవ టన్నల్స్ నిర్మాణ స్థలమునకు వచ్చారు. అచ్చట ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ యస్. కామేశ్వరరావు మంత్రిగారికి స్వాగతం చెప్పి టన్నల్స్ నిర్మాణం 4510 అడుగులకుగాను ఇప్పటికి 1500 అడుగుల నిర్మాణం జరిగిందని మరొక టన్నల్ త్రవ్వకం పాక్షికంగా పూర్తయిందని వివరించారు. అచ్చటి నుండి మంత్రిగారు సపరివారంతో బయలుదేరి విజయపురిలో జరిగే కంట్రోలు బోర్డు సమావేశంలో పాల్గొనటానికి వెళ్ళారు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్‌కు ఎ.పి.సి.సి. సహాయం

పళ్లంరాజుతో కాంగ్రెస్ అధ్యక్షుని చర్చలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 16

ఈ రోజు సాయంకాలమే ఇక్కడికి వచ్చిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎం. పళ్లంరాజును కలుసుకొని ఒరిస్సా శాసన సభకు జరగనున్న మధ్యంతర ఎన్నికలలో ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటికి అందజేసినసహాయం గురించి చర్చించారు.

ఈ చర్చల సమయంలో హాజరై ఉన్న ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ విజయానంద్ పట్నాయక్ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఇవ్వవలసిన సహాయాన్ని వివరించారు.

అంతకుముందు విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డి ఒరియా, తెలుగు భాషలు కూడా తెలిసిన శ్రీ కాకుళం, విశాఖపట్టణంజిల్లా నుంచి ఒరిస్సాకు కాంగ్రెస్ వలంటీర్లను పంపవచ్చునని అన్నారు.

రాయపూర్‌లో మధ్యప్రదేశ్ కాంగ్రెస్ వాదులతో కూడా శ్రీ సంజీవ రెడ్డి, శ్రీ పట్నాయక్ ఈ విషయం పైనే చర్చలు జరిపి ఇక్కడికి వచ్చారు.

గర్భనిరోధక శస్త్ర చికిత్సా శిభిరం

బందరులో ప్రారంభం

బందరు, ఏప్రిల్ 16.

గర్భనిరోధక శస్త్ర ఉచిత చికిత్సా శిబిరం (పురుషులకు మాత్రం) జిల్లా కేంద్ర ఆసుపత్రిలో జిల్లా కలెక్టరు డాక్టరు రామ్ కెవిపా ప్రారంభోత్సవం గత బుధవారం జరిపారు శాసనసభ్యులు డాక్టరు రాళ్ళపల్లి అచ్యుతరామయ్య అధ్యక్షత వహించారు.

జిల్లా కుటుంబ నియంత్రణ సంఘం, గూడూరు పంచాయతి సమితి సంయుక్తంగా ఈ శిబిరం నిర్వహించుతున్నారు. ఒక వారం రోజులు మాత్రమే శిబిరం పనిచేస్తుందని వ్యాకటించారు. శిబిరం ప్రారంభిస్తూ కలెక్టరు పేపాగారు పంచాయతీ ప్రాంతాలలో సమితులే తగిన కృషి తీసుకుని ఈ లాంటి కార్యక్రమాలు జయప్రదంగా జరిగేటట్లు చూడాలని నేడు దేశంలో కుటుంబ నియంత్రణే ప్రధాన సమస్యగా తయారయిన దన్నారు. డాక్టర్లు టి. నారాయణరెడ్డి (డి యం. ఓ.). తుర్లపాటి సుబ్రమణ్యేశ్వరరావు, వి. వి. రామమోహనరావు, యస్. ప్రకాశరావు, శ్రీ యం. బాలచంద్రారావు గార్లు కూడా ప్రసంగించారు.

ప్రారంభంలో గూడూరు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ బూరగడ్డ నిరంజనరావు అధ్యక్ష, ప్రారంభకులకు, అతిథులకు స్వాగతం చెప్పారు. (స్వ. వి)

గూడూరు బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ బిరూరూరి నాగభూషణాచార్యులు వందన సమర్పణతో సభ ముగిసినది.

సింహళ మంత్రివర్గ అత్యవసర సమావేశం

కొలంబో, ఏప్రిల్ 16

సింహళం తమిళభాషా హక్కుల కోసం ఫెడరల్ పార్టీ ప్రారంభించిన శాసనోల్లంఘనోద్యమంపై చర్చ జరపటానికి మంత్రివర్గం రేపు అత్యవసరసమావేశం జరుపుతున్నది.

స్టేట్ ఆఫ్‌పంజాబ్ నౌక జల ప్రవేశం

విశాఖపట్టణం, ఏప్రిల్ 16

ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్ కోసం హిందూస్తాన్ నౌకా కర్మాగారం వారు నిర్మించిన స్కాట్ ఆఫ్ పంజాబ్ అనే 12 300 టన్నుల నౌకకు రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమ్ సేన్ సచార్ నేడు జల ప్రవేశోత్సవం చేశారు.

ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ పి. ఎన్. రబాడీ నౌకను స్వీకరించారు.

కమోడోర్ బి ఎన్. వెల గవర్నర్‌కు స్వాగతం చెప్పారు. హిందుస్తాన్ నౌకా కర్మాగారంలో నిర్మించిన నౌకలలో ఇది ఐదవదనిఆయన అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ ఉద్బోధ

1వ పేజీ తరువాయి

సర్దార్ కైరాన్ తమ ప్రసంగాలలో ఐ ఎన్ టి యు సి. కృషిని ప్రసంసించి, కమ్యూనిస్టులు, వారు ఏర్పాటు చేసిన కార్మిక సంఘాలు దేశద్రోహ కరమైనవని, వారు ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.

ఆరంభంలో ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు శ్రీ మైకెల్ జాన్‌సు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎఫ్. ఆర్. వాసవదాను ఉద్దేశించారు.

తమ అధ్యక్షోపన్యాసంలో శ్రీ జాన్ కార్మికులకు ఇతోధిక ఉద్యోగ పరకాలను కల్పించిన అవసరాన్ని, వారి జీవన ప్రమాణాలను వృద్ధి పరచ వలసిన అవసరాన్ని ఉద్ఘాటించారు. పారిశ్రామిక సంస్థల యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించ వలసిన అవసరాన్ని కూడా ఆయన ఉద్ఘాటించారు.

రాష్ట్రపతి అలహాబాద్ పర్యటన

అలహాబాద్, ఏప్రిల్ 16

పండిత్ మోతీలాల్ నెహ్రూ శత జయంత్యుత్సవ సందర్భంలో వచ్చే మే 6 వ తేదీనాడు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ అలహాబాద్‌కు రావచ్చునని తెలుస్తున్నది ఈ సందర్భంలో జరిగే ఉత్సవాలలో పాల్గొనటంతోపాటు రాష్ట్రపతి మోతీలాల్ నెహ్రూ అస్పత్రి నూతన భవనానికి ప్రారంభోత్సవం కూడా చేస్తారు.

శతజయంత్యుత్సవాలు ఏప్రిల్ 30 వ తేదీనాడు ప్రారంభమై మే 6 వరకు జరుగుతాయి.

తజికిస్తాన్ సోవియట్ రిపబ్లిక్ ప్రధానికి ఉద్వాసన

మాస్కో, ఏప్రిల్ 16

పత్తిని విరివిగా ఉత్పత్తిచేసే తజికిస్తాన్ రిపబ్లిక్‌లో కమ్యూనిస్టుపార్టీ నాయకుడు, ప్రధానమంత్రిని వారి పదవులలో నుంచి తొలగించటమే కాక పార్టీలోనుంచి కూడా బహిష్కరించినట్టు ప్రవదా నేడు వెల్లడించింది.

వారు కమ్యూనిస్టుపార్టీ సూత్రాలకు, లెనిన్ సిద్ధాంతాలకు విరుద్ధంగా ప్రవర్తించారని, అశిత జన పక్షపాతం ప్రదర్శించారని ప్రవదాతెలిపినది.

తజిక్ సుప్రీం సోవియట్ శ్రీ ఎ. కబరోవ్‌ను నూతన ప్రధానిగా నియమించినది. మాజీ ప్రధాని జబార్ రసులోవ్‌ను పార్టీ కమిటి నూతన ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది.

ప్రధానితో 90నిమిషాలసేపు దలైలామా చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

దలైలామా నేడు ప్రధానినెహ్రూను కలుసుకొని 90నిమిషాలసేపు సంభాషణలు జరిపారు.

విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ అర్. కె నెహ్రూ, సంయుక్త కార్యదర్శి శ్రీ కె. ఎల్. మెహతా ఈ సమావేశ సందర్భంలో అక్కడ ఉన్నారు.

తాములాసానుంది పరారైనా వచ్చినతర్వాత భారతదేశానికివచ్చిన టిబెటన్ శరణార్థుల పునరావాస సమస్యగురించి దలైలామా ప్రధానితో చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది చర్చలు రాజకీయేతర విషయాలకే పరిమితమై ఉండలేదు.

అమెరికా అటార్నీగా నీగ్రో నియామకం

వాషింగ్టన్, ఏప్రిల్ 16

అమెరికా ప్రసిడెంట్ శ్రీ కెన్నెడి ఈ రోజున చేసిన ప్రకటనలో ఉత్తర కాలిఫోర్నియా రాష్ట్రానికి అటార్నీగా శ్రీ సెసిల్ పూల్ అనే నీగ్రో న్యాయవాది ని, నియమింపదలచినట్లు తెలిపారు.

అమెరికా సంయుక్తరాష్ట్రాల్లోనీగ్రో జాతివాడు అటార్నీగానియమింపబడటం ఇదే ప్రథమం. ఈ నియామకాన్ని ఇంకా సెనెట్ ఆమోదించవలసి యున్నది.

భారత విద్యుత్ పరిశ్రమకు రష్యా సహాయం

భారత ప్రజలు తమ పరిశ్రమలను నిర్మించుకొని తద్వారా సంపూర్ణ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించుకోటానికి జరిపే ప్రయత్నాలకు సోవియట్ దేశం పూర్తి మద్దతునిస్తుంది. పారిశ్రామికాభివృద్ధికి విద్యుత్ పరిశ్రమ పునాది అని సోవియట్ ప్రజలు స్వానుభవం వల్ల తెలుసుకొన్నారు. అందువలనే సోవియట్ దేశం నైవేలీలో 250,000 కిలోవాట్ల ఇంధన విద్యుత్ కేంద్రాన్ని నిర్మించుకోటానికి భారత దేశానికి సహాయం చేస్తున్నది. ఈ సందర్భంలో ట్రాన్స్‌మిషన్ లైన్లు, రోడ్లు మొదలైన వాటిని వేయటం పనిపూర్తయింది. విద్యుత్ కేంద్రభవన నిర్మాణం కొనసాగుతున్నది. ఈ విద్యుత్ కేంద్రం మొదటి విభాగాన్ని 1961 లోపే పూర్తి చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఇటీవల తీసుకొనబడిన లిగ్నయిట్ నిధులకు సమీపంలోనే యీ విద్యుత్ కేంద్రం నిర్మింపబడుతున్నది. ఇక్కడ లభించే లిగ్నయిట్ ఇంధనంగా ఉపయోగింపబడుతుంది. నైవేలీ లిగ్నయిట్ నిధులు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయటానికేగాక రసాయనిక యెరువులు ఉత్పత్తి చేయటానికి గూడా వినియోగింపబడుతాయి.

సోవియట్ యంత్రాలు

సోవియట్ యంత్రాగారాలో తయారయిన యంత్రాలు నైవేలీ విద్యుత్ కేంద్ర నిర్మాణంకోసం వస్తున్నాయి. లెనిన్‌గ్రాడ్‌లోనియంత్ర నిర్మాణ యంత్రాగారం ఒక్కొక్క దానికి 50,000 కిలోవాట కెపాసిటి గల ఐదు ఆవిరి టర్బయిన్లను నైవేలీ విద్యుత్‌కేంద్రంకోసం నిర్మిస్తున్నది.

ఈ విద్యుత్ కేంద్రంకోసమే జాగనోర్‌లోని క్రాస్నీ కొటెల్స్ చిక్ యంత్రనిర్మాణ యంత్రాగారం బాయిలర్లను తయారు చేస్తున్నది. ఈ బాయిలర్లకు గంటకు 220 టన్నుల ఆవిరిని ఉత్పత్తి చేయగల కెపాసిటి ఉంటుంది.

లెనిన్ గ్రాడ్ విద్యుత్ పరికరాల యంత్రాగారం, స్వజన్ భారీయంత్ర నిర్మాణ యంత్రాగారం, మాస్కో ట్ర

ప్రజా పీడనను తొలగించేందుకు జాతీయ ప్రజాస్వామిక సంఘటన

:(o):

కమ్యూనిస్టు కాంగ్రెసుకు శ్రీ అజయఘోష్ సమర్పించిన నివేదికాంశాలు

లుముంబా నగర్ ఏప్రిల్ 16

కమ్యూనిస్టు పార్టీ మహాసభలో పార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్ రాజకీయ తీర్మానం ప్రవేశపెడుతూ, సమర్పించిన అధికార ముసాయిదా నివేదిక అంశాలను నిన్న అర్ధరాత్రి పత్రికలకు విడుదల చేశారు.

రాజకీయ తీర్మానంలో చేయవలసిన సవరణలు, చేర్పులు, మార్పులు యీ అధికార ముసాయిదాలో యింకా చేర్చలేదు. పార్టీకాంగ్రెసు ఆదేశాన పారం. జరగవలసిన చేర్పులు, మార్పులు లేని తొలి ముసాయిదా భాగాలవి ప్రస్తుతానికి విడుదల చేశారు.

శ్రీ అజయఘోష్ అరవ కమ్యూనిస్టుపార్టి మహాసభకు సమర్పించిన నివేదికాంశాలు:

"ప్రపంచ శాంతిస్థాపనకు, నిరాయుధీకరణ సాధించేందుకు భారత దేశం నిర్వహిస్తున్న పాత్రకు కమ్యూనిస్టుపార్టి యెంతో గర్విస్తుంది. ఐతే ప్రజాశక్తిని సంఘటిత పరచడానికి చాలా తక్కువ కృషియే జరిగింది.

ప్రస్తుతం భారత దేశం అవలంబిస్తున్న విదేశాంగవిధానమే ఏకైకమార్గంగా యీ పార్టీ కాంగ్రెసు పరిగణింపజాలదు. విదేశాంగ విధానంపట్లఅంటీఅంటని విధానాన్ని అవలంబించటం గాని, మౌనంగా సహించటంగాని జరగదు. దేశంలో విదేశాంగ విధానాన్ని మార్చించేందుకు కృషి చేస్తున్న శక్తులు ఉన్నాయి. ఆశక్తులన్నింటిని యెదుర్కోడానికి గాక, అనేక సందర్భాలలో భారత ప్రభుత్వం వలస విధానంపట్ల ఊగిసలాడుతూ దృఢమైన మార్గం అవలంబించలేకపోవటంవల్లనూ ప్రజాశక్తిని సంఘటిత పరచవలసిన అవసరంనేడు ఎంతైనా వుంది.

కాంగో సమస్య

కాంగో వ్యవహారంలో భారత దేశపు "ఉగిసలాట విధానం" మన్నట్టం. బెల్జియం సామ్రాజ్య వాదాన్ని నిరసిస్తూనే, బెల్జియం సామ్రాజ్యవాదుల, వారి తొత్తుల ఆటలకు ముద్దరు యిస్తున్న అమెరికన్ విధానంపట్ల మౌనం వహించింది. ఇలాటి విధానం భారతీయ విధానానికి ప్రజాభిమతానికి విరుద్ధం అవిధానం భారత ప్రజాభిప్రాయానికి ప్రతిబింబం కాదు. ఈ ఉగులాటను ప్రజాశక్తితో అరికట్టక పోతే విపరీత పరిణామాలకు దారి తీసి, ప్రపంచంలో భారత కీర్తి, ప్రతిష్టలను తగ్గించి వేస్తాయి.

ఆర్థిక విధానం

వెనుకటికంటే భారత ఆర్థిక విధానం ఋనాదులు మరింత సౌష్టవమైనాయి. అనేక కీలక పరిశ్రమలు, ప్రాథమిక పరిశ్రమలునలకొన్నాయి అతే యీ భారీ, కీలక పరిశ్రమల వ్యాప్తిలో ప్రభుత్వరంగమే ప్రధాన భూమిక వహించాలి. విదేశీ ఆర్థిక సహాయం విషయంలో అమెరికా అదిగాగల పాశ్చాత్య ధనికవాద దేశ సహాయాన్ని కీర్తిస్తూ, సోషలిస్టు దేశాలు చేస్తున్న సహాయాన్ని సరిగా పరిగణించని ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయి వైఖరి జాతీయతత్వానికి విహ్నమని పిస్తోంది. అమెరికా ఆర్థిక సహాయానికి వడ్డీ రేటు ఎక్కువ, ప్రపంచ మార్కెటు ధరల కంటె హెచ్చు రేటుకు, అమెరికా వస్తువులనే కొనాలనే నిబంధనలూ వున్నది.

సమాజంలో, కొన్ని వర్గాల వారి చేతులలోనే ధనమంతా పేరుకుపోయి గుత్త స్వామ్యవిధానం మరింత స్పష్టపడుతున్నది. రాజకీయ అధికారం అంతా ఒకే ఒకపార్టీ చేతుల్లో ఉండిపోయింది అవినీతి, లంచగొండి తనం విస్తృతంగా పరివ్యాప్తం కావడానికి యీ రెండూ ఒకదాని కోసకటి తోడవుతున్నాయి.

భారీయెత్తున విదేశాలలో ఋణాలు చేయడాన్ని కమ్యూనిస్టుపార్టి వ్యతిరేకిస్తుంది వీలైనంత తక్కువగానే విదేశాలలో ఋణం చేయదగుననీ, యీ విషయంలోగూడ పటిష్టమైన చర్యలు అవసరమనీ కమ్యూనిస్టు పార్టి భావిస్తుంది".

గత మూడు సంవత్సరాల రాజకీయ పరిణామాలను శ్రీ ఘోష్ తమ నివేదికలో సమీక్షిస్తూ, బక్య ప్రజా వుద్యమం ఎక్కడెక్కడైతే బలంగా ఏర్పడి పనిచేసిందో అ ప్రాంతాలలో ప్రభుత్వం ప్రజాభీష్టానుగుణ్యంగా నడుచుకొనేట్లు చేయటం జరిగిందన్నారు. తృతీయ ప్రణాళికా కాలంలోగూడా అధికమైన పన్నుల భారంనుండి ప్రజలను తప్పించేందుకు పోరాటం కొనసాగ వలసియే వుంటుందన్నారు.

ప్రజల యీతిబాధలను తొలగించాలంటే. కమ్యూనిస్టు పార్టి మరియు వుద్యోగామ్య చైతన్యయుత ప్రజాస్వామిక శక్తులు కలసి కార్యాచరణ విధానాన్ని నిరయించుకోవలసి వుంటుంది లేనిచో పేదల భారం పెరిగి, ధనికులు మరింతగా ధన స్వాములు అయ్యే ప్రమాదం హెచ్చుకాకలదని శ్రీ ఘోష్ అ నివేదికలో హెచ్చరించారు,

మంచినీటి సరఫరా పథకానికి విరాళాలు

గుంటూరుజిల్లాకు ప్రత్యేకస్థానం ఉందని శ్రీఅల్లూరి ఉద్ఘాటన

(స్వకీయ విలేకరి)

నిడుబ్రోలు, ఏప్రిల్ 16

"మాప్రభుత్వం దృష్టిలోగుంటూరు జిల్లా కొక ప్రత్యేకత ఉన్నది. ఈ జిల్లా విషయాలను మేము ప్రత్యేక దృష్టితోనే చూస్తుంటాము. ఈజిల్లాలో గ్రామీణ మంచినీటి సరఫరా పథకాలకు గ్రాంటుఇవ్వడానికిప్రభుత్వం యెల్లప్పుడూ సిద్ధమే ఇచ్చిన గ్రాంట్లను సద్వినియోగం చేయవలసిన బాధ్యత జిల్లాపరిషత్తువారియందున్నది," అని ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖామాత్యులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు యీ నెల 18 న నిడుబ్రోలు హరిజనవాడలో యేర్పాటయిన మంచినీటి సరఫరా పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు. ఈ పథకాన్ని 24 వేల రూపాయలు ఖర్చుచేసి పంచాయతీ రూపొందించింది. ఈ సందర్భంలో జరిగిన సభకు శాసన సభ్యులు శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షత వహించారు.

సమావేశమునకు శ్రీ కుదూరి నాగేశ్వరరావు (జిల్లా పరిషత్ చైర్మన్) శ్రీ మంతెన వెంకటరాజు, యంకా అధికారి, అనధికారులు వచ్చారు పంచాయతీ అధ్యక్షులు శ్రీ శివరామకృష్ణ ప్రసాదు మంత్రికి పూలమాలలువేసి స్వాగతం చెప్పారు.

నిడుబ్రోలు పంచాయతీ, హరిజనులు, వడ్రంగం సొసైటిలతరపున సన్మాన పత్రములు మంత్రికి సమర్పించారు.

గుంటూరుజిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ పాములపాటి అంకినీడు ప్రసాదరావుగారు మంత్రికి, సభ్యులకు కృతజ్ఞత తెలియజేశారు

ఆయుర్వేద కళాశాల పట్టభద్రులు

'ఏ' క్లాసులో చేర్చలనితీర్మానం

విజయవాడ, ఏప్రిల్ 16

అవిభక్త మద్రాసు ప్రభుత్వంచేలో గడ గుర్తింపబడిన శ్రీరామ మోహన ఆయుర్వేద కళాశాల, శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాలలో లక్ష్యలక్షణ పూర్వకముగా చదివి పట్టభద్రులైన వైద్యులను ఇప్పటి ఆంధ్ర ఆయుర్వేద బోర్డు వారు 1960 డిసెంబరు 27 న "ఏ" క్లాసులో రిజిస్టరు చేయవలసినదిగా తీర్మానించి ఉండగా ప్రభుత్వం దానిని గమనించక 1961 మార్చిలోన ప్రచురింపబడిన G17వనెం జి.ఓ.లో వారిని ఆయుర్వేద చట్టం 27 వ సెక్షన్ 1 సి క్రింద పరిగణించి "బి" క్లాసులో రిజిస్టరు చేయుట అక్రమమని, ఏప్రిల్ 3న ఆంధ్రాయుర్వేద బోర్డు సమావేశంలో వీరిని "ఏ" క్లాసులో గుర్తించి రిజిస్టరు చేయవలసినదిగా తీర్మానించిన ప్రకారం ప్రభుత్వం వీరిని "ఏ" క్లాసులో చేర్చాలని కోరుతూ ఇటీవల సమావేశమైన శ్రీరామమోహనఆయుర్వేద కళాశాల పట్టభద్రుల సంఘ సమావేశంలో తీర్మానించారు.

వైద్య విద్వాన్ కంభంమెటు విష్ణుభర్తనరావు సభాధ్యక్షత వహించారు.

ఈ కళాశాల పటభద్రుల సమ్మేళనం రాజమండ్రిలో 1961 మే 21, 22 తేదీలలో ఆయుర్వేదబార్య అంబార్కా సాత్రీరామమూర్తి అధ్యక్షతను జరపటానికి మరో తీర్మానం చేశారు.

తెరచాప ఓడలద్వారా సరుకుల దిగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

కొన్ని నిర్దిష్ట దేశాలనుంచి తెరచాప ఓడలద్వారా కొన్ని సరుకులను దిగుమతి చేసుకునేందుకు గత జనవరిలో ప్రకటించిన రాయితీని మరో మూడు నెలలపాటు ఉపయోగించుకోవడానికి వీలుగా 1961 జూన్ 30 వరకూ అ గడువు పొడిగించారని నేడిక్కడ జారీచేసిన ఒక ప్రకటనలో పేర్కొనబడింది.

ఫిలడెల్ఫియాలో భారతీయ కళా ప్రదర్శన

ఫిలడెల్ఫియా, ఏప్రిల్ 16

ఇక్కడ మెక్లర్ గేలరీలో ఏర్పాటైన భారతీయ కళాఖండాల అపూర్వ ప్రదర్శన ప్రారంభోత్సవానికి 200 పైగా ప్రేక్షకులు హాజరైనారు.

ఈ ప్రదర్శనలో పది శతాబ్దాల నాటి అమూల్య భారతీయ వర్ణ చిత్రాలు, శిల్పాలు, తదితర కళా ఖండాలను ప్రదర్శిస్తున్నారు. కళా విమర్శకులు, సంకలనకర్తలు, విద్యావేత్తలు, విద్యార్థులు, కళాకారులు, వీటిని చూడటానికి ప్రదర్శన ప్రారంభోత్సవానికి వచ్చారు.

దాదాపు సంవత్సరం పాటు ఈ గేలరీని నిర్వహించిన పాల్ మేక్లర్ ఈ కళా ఖండాలను ప్రయివేటు వ్యక్తులు, మ్యూజియంలు, కళా సంస్థలనుంచి సేకరించబడినవన్నారు ఈ ప్రదర్శనం నెలరోజులపాటు ఉంటుంది

"భారతీయ కళా ప్రదర్శనాలు నిర్వహించటంలో, హర్షించటంలో పాశ్చాత్య ప్రపంచం కొంచెం మందగొడిగా ఉంటుందని నాకు తెలుసు అయినా ఈ ప్రదర్శన ప్రారంభమైనది. మొదలు దీని సందర్శిస్తున్న ప్రేక్షకులనుబట్టి వ్యాపార రీత్యానూ. కళ దృష్ట్యానూ ఇది మన విజయమనే చెప్పాలి" అన్నారాయన.

ఇందులో ప్రదర్శింపపడిన శిల్పాలలో రెండవ లేక మూడవ శతాబ్దానికి చెంది గుప్తయుగానంతరపు సూర్య విగ్రహం, పదకొండవ శతాబ్దికి చెందిన ఖజురాహో (ఉత్తర మధ్య భారత దేశం) శిల్పం కార్దూలం ఉన్నవి.

ఇందులోని వర్ణ చిత్రాలలో 18 వ శతాబ్దానికి చెందిన కాంగ్రా సంప్రదాయంలో నీలగ్రాహ సీతా, రాముల చిత్రం 1800 వ సంవత్సరపు కాంగాల చిత్రం ప్రేమికులు, 1875 నాథ కాళీఘాట్ రాధాకృష్ణుల చిత్రం, 18 వ శతాబ్దపు గులర్ దర్బారు చిత్రం, 1800 సంవత్సరపు కాంగా చిత్రం రాజాప్రాసాదం దృశ్యం ఉన్నవి.

ఇంకా ఈ ప్రదర్శనలోని కళా ఖండాలలో ప్రఖ్యాత భారతీయ చిత్రకారుడు మన్‌మోహన్‌సామంత్ సమకాలీన చిత్రాలు కూడా ఉన్నవి. శ్రీ సామంత్ పెన్సిల్వేనియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి.

ఈ ప్రదర్శనాన్ని చూడటానికి గుంపులు గుంపులుగా ప్రేక్షకులు రావటాన్ని గురించి పెన్సిల్వేనియా యూనివర్సిటీ పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థిని (బొంబాయి) కు మారి ఉత్సాహ్ ఇట్లా వ్యాఖ్యానించింది.

సామాన్య అమెరికన్లకు సైతం కళల పట్ల ఇంతటి ఆసక్తి ఉండటం ఆశ్చర్యమైన విషయం. అర్టు గేలరీలు సందర్శించటానికి, సంగీత కచేరీలు, నాటకాలు, తదితర విజ్ఞాన కార్యక్రమాలకు హాజరు కావటానికి తమ కాలాన్ని వినియోగించేవారు ఇక్కడ లెక్కకు మించి ఉన్నారు. మాదేశపు కళలను గురించి తెలుసుకోటానికి ఇంతమంది ఈ ప్రదర్శనానికి రావటం అద్భుతంగా ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లో సైనిక పాఠశాల

రక్షణమంత్రి వద్దకు ఆంధ్ర యం. పి. ల రాయబారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

ఆంధ్రప్రదేశ్‌లో ఒక సైనిక పాఠశాలను నెలకొల్పవలసిన అవసరమున్నదని రక్షణమంత్రి శ్రీ వి. కె మీనన్‌ను, ఉపమంత్రి శ్రీ కె. రమరామయ్యలతో కలసిన రాయబార వర్గం వారు వివరించారు.

ఈ రాయబార వర్గంలో ఆంధ్ర యం. పి. లైన డాక్టర్ జి. యస్. రాజు శ్రీ ఆర్. యల్. రెడ్డి, డాక్టరు అచ్చమాంబ, శ్రీ సి బాలిరెడ్డి. శ్రీ యం. సూర్యనారాయణ ఉన్నారు.

నెల్లూరు జిల్లాలో 400 ఎకరాలను కొంత ధనాన్ని ఇందుకు ఇస్తామని అన్నారు. విజయనగరం మహారాజా విజయ్ ఆనంద్ విశాఖపట్టణం జిల్లాలోని కోరుకొండ సమీపంలో దీనికి కావలసిన భూమిని ఇస్తామన్నారు.

బొంబాయి (వొర్లి) లోని కార్మికవాడ

అహమ్మదాబాద్‌లోని నూతన కార్మికవాడ

అమరజీవి టాగూర్

:(o):

శతజయంతి సభలో ఉపరాష్ట్రపతి శ్రద్ధాంజలి

"శ్రీ రవీంద్రనాథ టాగూర్ చిరంజీవి. మన హృదయాలలో అమరజీవిగా వారు నిత్యులు. వారి రచనలు మన హృదయసీమలో శాశ్వత పీఠాన్ని ఏర్పరచుకొన్నాయి" అని ఉపరాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ అన్నారు. శ్రీ టాగూర్ మహాకవియనితో చిరకాలం సంబంధంగల "వంగీయ సాహిత్య పరిషత్" ఆధ్వర్యాన జరుగుతున్న "టాగూర్ శత వార్షిక జయంత్యుత్సవాల"ను ప్రారంభిస్తూ ఉపరాష్ట్రపతి శ్రీ టాగూర్‌కు శ్రద్ధాంజలి ఘటించారు.

డా॥ రాధాకృష్ణన్ ఇంకా ఇలా అన్నారు. "టాల్‌స్టాయ్ అన్నట్లుగా ఒక దేశాన్ని ఎవరు పాలించారోలేదో మనకనవసరం. కాని ఆ పాలకుడు మనకిచ్చిపోయిన యే ఒక్క మహత్తర సత్యమైనా చాలు. అతడు అమరుడవటానికి. ఈ వాక్యాలు శ్రీ రవీంద్రుని పట్ల అన్వయిస్తవని నా ఉద్దేశ్యం."

ఉపరాష్ట్రపతి శ్రీ టాగూర్ తో తమ పరిచయాన్ని వివరిస్తూ మొట్టమొదటిసారి విశ్వకవితాము మైసూర్ లో 1919లో కలుసుకున్నామన్నారు. తదాదిగా గురుదేవులతో తమకు సాన్నిహిత్య మభ్యించిందన్నారు. 1940 లో శ్రీ టాగూరుకు ఆక్స్‌ఫర్ విశ్వవిద్యాలయంవారు గౌరవ డాక్టరేట్ పట్టాన్ని ప్రసాదించేనమయంలో శ్రీ సర్ మారిస్ గయర్ వెంట తాము, అక్కడ వున్నామన్నారు. ఆసందర్భంలో శ్రీ రవీంద్రుని గురించి పల్కిన వాక్యాలను ఉదాహరించారు. డా. రాధాకృష్ణన్. "శ్రీ రవీంద్రులు సంగీత, సాహిత్య, చిత్రకళలకు చేసిన మహత్తరమైన సేవకారణంగా నేటిభారతుల కందరకూ అప్తమిత్రుడు" అరోజుల్లోనే "ది టైమ్స్" పత్రిక సాహిత్య సంచిక శ్రీ టాగూర్ గౌరవార్థం ప్రత్యేకంగా ప్రకటింపబడ్డది.

"ప్రపంచ సత్యాలను ప్రవచించే వంగ భాషా రచనలు మన దేశాన్ని చైతన్యవంత మొనర్చాయి. శ్రీ టాగూర్ రచనలు అందరినీ ఉత్తేజితులుగావించే భావుకత కల్గినవి" అంటూ డా. రాధాకృష్ణన్ టాగూర్ రచనల్లోని విశిష్టతను, వారిసిద్ధాంతాలలోని సత్యాన్ని వివరించారు.

"శ్రీ గురుదేవుల ఆశయాల కోటయే విశ్వ భారతి విశ్వ విద్యాలయం" అన్నారు ఉప రాష్ట్రపతి.

"శ్రీ టాగూర్, మాతృదేశాన్ని గురించి మాట్లాడేటప్పుడు భాషాభౌతిక సరిహద్దులతో గూడిన సంకుచిత తత్వాలకు అతీతులుగా మార్గాడేవారు. భారతీయ సంస్కృతి విస్తృత్వంలో ఎకత్వాన్ని నిరూపించేది. భారతీయ సంస్కృతి మహత్తరమైనది" అశోకుడు, బుద్ధుడు, నానక్, గాంధీ కబీర్ అడుగుజాడల్లో నడవాలని జాతికిప్రబోధం చేయాలి అనే వారు తరచూ శ్రీ గురుదేవులు.

"హిందూ మహమ్మదీయ సఖ్యతకై పాటుపడాలనీ, ప్రజల్లో వచ్చే సాంఘిక విప్లవాలను ప్రజలే సరిదిద్దు కోవాలనీ ప్రబోధించేవారనీ ప్రాపంచిక సుఖాలను వర్జించినందువల్ల ఎదో మోక్షం లభిస్తుందని భావించడం వ్యర్థమనీ, ప్రజల్లో వుంటూనే వారిని సంస్కరించాలని శ్రీ టాగూర్ భావించేవారని, అన్నారు డా రాధాకృష్ణన్.

శ్రీ టాగూర్ శతవార్షిక జయంతి చిహ్నంగా డా. రాధాకృష్ణన్ మారుదిపాలను నెలిగించిన తదుపరి, అవనీంద్రనాథ టాగూర్, ముకుల్ దేవ్, రమేశ్ చక్రవర్తి ప్రభృతి ప్రఖ్యాత చిత్రకారుల చిత్రాలు, ఫొటోలు, శ్రీ రవీంద్రుని మొట్టమొదటి ప్రచురణలు వగైరాలుంచిన ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా డా. సి. డి దేశముఖ్, శ్రీ పి. సి. మహాలనోబిస్, ఇంకా శ్రీ టాగూరు సన్నిహితుల చేత ఉపన్యాసాలను ఏర్పాటు చేసింది వంగీయ పరిషత్.

సర్వోదయపురం, ఏప్రిల్ 15

ఏప్రిల్ 10 వ తేదీ రాత్రి 10 గంటలకు ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ లోక సేవకుల సమావేశంలో ఇంతవరకు సంయోజకులుగా ఉంటూన్న శ్రీ ప్రభాకర్‌జీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

ఈస్టుకోస్టు ఫుడ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్

మేనేజిమెంటు-కార్మికసమస్య పరిష్కారం

విజయవాడ, ఏప్రిల్ 16

ఈస్టుకోస్టు ఫుడ్‌ప్రొడక్ట్స్ లిమిటెడ్‌లో కార్మికులకు మేనేజిమెంటుకు మధ్యవచ్చిన వివాదం పరిష్కారమయింది. కంపెనీతరపున మేనేజింగు డైరక్టరు శ్రీ మద్ది సుదర్శనం, కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ పి సోమసుందరావు. ఉపాధ్యక్షుడు శ్రీ అంజిరెడ్డి, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. జగన్నాథరావు కలిసి కార్మికుల వేతనాల సమస్యను పరిశీలించి ఒక ఒప్పందానికి వచ్చారు.

ఏప్రిల్ 1 నుంచి సిబ్బందికి పన్నెండున్నరశాతం వేతనాలు పెంచడానికి అంగీకరించారు. దీనివల్ల కనీసవేతనం రు. 1-56 నుంచి అయిందనీ, బోనసు సమస్యకూడా పరిష్కారం కాగలదనీ శ్రీ జగన్నాథరావు అన్నారు.

ఆంధ్రజాతీయ కళాశాలవార్షికోత్సవం

మచిలీపట్నం, ఏప్రిల్ 16

ఆంధ్రజాతీయ కళాశాల ఓరియంటల్ మాధ్యమిక పాఠశాల ప్రథమ వార్షికోత్సవము గత సోమవారం సాయంకాలం బచ్చుపేటలోని పాఠశాల ఆవరణలో, కృష్ణా జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కాశీనాథుని పూర్ణ మల్లిఖార్జునుడు అధ్యక్షతను జరిగింది.

శ్రీ పూర్ణమల్లిఖార్జునుడుతమప్రసంగంలో దేశం ఐకమత్యానికి కట్టుబడి వుండుటకు ప్రధాన కారణం. సంస్కృతమని యిలా, దాని ప్రాశస్త్యాన్ని గుర్తించి పరదేశాలవారు, యీ భాషలోని గ్రంథాలను మధిస్తున్నారనారు. రాజ్యాంగంలో సంస్కృతానికి అర్హస్థాన మిచ్చారన్నారు రాజకీయ పోరాటంద్వారా ఈ భాష అభివృద్ధి చెందగలుగుతున్నదన్నారు.

శ్రీ పి. వి యల్. నరసింహారావు వార్షిక నివేదిక చదివి, వందన సమర్పణ చేశారు.

పంచాంగం

సోమవారం

17 ఏప్రిల్, 1961

శ్రీ ప్లవ నం॥ రవైశాఖశుద్ధ విదియ ఉదయం 8-47 వరకు, భరణి ఉదయం 7-10 వరకు వర్జ్యం రాత్రి 7-21 మొదలు 8-58 వరకు. తదియ తిథి

వ్యాపారస్తులకు :— వెండి బంగారాలు తేజి ప్రత్తి నూలుమంది, నూనె దినుసులుతేజి, చింతపండు బెల్లం నిలకడ మిర్చి పసుపు తేజి, ధాన్యాలు అపరాలు మార్పులుండవు

గైతులకు :— ఈ దినం సామాన్య పనులు చూచుకొనుట మంచిది నూతన ప్రారంభములకు అనుకూలము కాదు

మంచి చెడ్డలు :— వృత్తి వ్యాపారాలకు, సంఘ కార్యాలకు, దావాలు దాఖలు చేయుటకు, వివాద పరిష్కారాలకు, ఆటలకు మంచిది డబ్బు లాదేవా దేవీలకు, నూతన వ్యక్తులతో వ్యవహరించుటకు, స్పెక్యులేషన్‌కు మంచిదికాదు. అనుమానస్తులకు దూరంగా ఉంచండి

అదృష్ట సంఖ్యలు :— 6-4-8

శ్రీ జగద్గురు శంకర జయంతి

సికింద్రాబాద్, ఏప్రిల్ 16

శ్రీ జగద్గురు శంకర జయంతి పందర్భంలో శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయము అపులమంద, సికిందరాబాద్‌లో యీ క్రింది కార్యక్రమములు జరుగును

ఏప్రిల్, 17 సోమవారము

ఉ॥ 7-00 అభిషేకము, పూజ, సహస్రనామార్చన, 7-30 వేదపారాయణ, మహాభాష్యప్రవచనము, శంకరవిజయపారాయణ, సా॥ 4-00 శంకరవిజయ పురాణము, 5-00 శ్రీ మద్రామాయణోపన్యాసములు, 6-00 వేదములోని అపూర్వవిషయములు 7-00 "పాటకచ్చేరి" ఆచార్య బ్ర॥శ్రీనూకల చినసత్యనారాయణ 8-00 హరికథ—"ఉత్తరగోగ్రహణం" హరికథానుభావి బ్ర॥శ్రీశ్రీమతి లక్ష్మి నరసింహశర్మ భాగవతార్.

ఏప్రిల్, 18 మంగళవారము

ఉ॥ 7-30 అభిషేకము, పూజ, సహస్రనామార్చన. 8-00 వేదపారాయణ శంకరవిజయ పారాయణ. మహాభాష్యప్రవచనము, సా॥ 4-00 శంకరవిజయ పురాణము, 5-30 శ్రీ మద్రామాయణోపన్యాసములు, 6-30 వేదములోని అపూర్వవిషయములు, 8-00 హరికథ .... "పార్వతీ కల్యాణము" కథాకేసరి శ్రీ ముట్నూరి కుటుంబరాయశర్మగారు.

ఏప్రిల్, 19 బుధవారము

ఉ॥ 7-30 అభిషేకము, పూజ, సహస్రనామార్చన, 8-00 వేదపారాయణ, శంకరవిజయ పారాయణ. మహాభాష్యప్రవచనము, సా॥ 4-00 శంకరవిజయ పురాణకాలక్షేపము, 5-30 శ్రీమద్రామాయణోపన్యాసములు, 6-30 వేదములోని అపూర్వవిషయములు, 8-00 హరికథ—"భక్త పోతన". హరికథాపీయూషవర్షబ్ర॥శ్రీ కూచిబొట్ల కోటీశ్వరరావుగారు

ఏప్రిల్ 20 గురువారము

ఉ॥ 7-30 అభిషేకము, పూజ, సహస్రనామార్చన, 8-00 వేదపారాయణ శంకరవిజయ పారాయణ. మహాభాష ప్రవచనములు, సా॥4 00 శంకరవిజయ పురాణము, 5-30 శ్రీ మద్రామాయణోపన్యాసములు.

పత్రికా రచయితల సంఘం

బాపట్ల, ఏప్రిల్ 16

స్థానిక పత్రికా రచయితలు గురువారం నాడు సమావేశమై పత్రికా రచయితల సంఘాన్ని నెలకొల్పారు. ఈ సంఘానికి శ్రీ కొంపల్లి అదినారాయణను అధ్యక్షుడుగాను. శ్రీ పి. వి. రాయుడు, శ్రీ యస్ హనుమంతరావులను కార్యదర్శులుగాను, శ్రీ ఎ. యల్ సత్యనారాయణను కోశాధికారిగను ఎన్నుకున్నారు.

సెంట్రల్ రైల్వే టెండర్

హైదరాబాద్‌నుంచి గాని, హైదరాబాద్‌కు గాని బుక్ చేయబడే పార్సిళ్ళు మరియు చిన్నచిన్న సామాన్లను తీసుకోవడం, డెలివరీ ఇవ్వడములకు సంబంధించిన అన్సిలరీ సర్వీసుల పనికి సీలువేసిన టెండర్లు బొంబాయి వి. టి. లోని సెంట్రల్ రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ వారు 15 5 1961 తేదీన మధ్యాహ్నం 3-00 గంటల వరకు తీసుకుందురు.

నిర్ణీత టెండరు ఫారములు, టెండర్లను పరిశీలించడానికి ఉన్న షరతులను, విజయవంతంగా నెగ్గిన టెండరు వ్రాసి ఇవ్వవలసిన ఎగ్రిమెంటు ఫారముల పెట్టుకు రు 2 లు చెల్లించి 10.5.1961 తేదీ మధ్యాహ్నం 3-00 గంటలలోగా డివిజనల్ సూపరింటెండెంటు (కమర్షియల్) సెంట్రల్ రైల్వే, సికిందరాబాద్ చిరునామా నుంచి పొందవచ్చును. ఫారముల ఖరీదు వాపసు యివ్వబడదు

టెండర్లు 18 5-1961 తేదీన 3-30 గంటలకు బొంబాయి వి. టి. లోని సెంట్రల్ రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటువారి కార్యాలయంలో తెరువబడును. ఆ సమయంలో హాజరవదలచిన టెండరర్లు గాని వారి ప్రతినిధులుగాని హాజరు కావచ్చును.

సెంట్రల్ రైల్వే టెండరు

వరంగల్ నుంచిగాని, వరంగల్‌కు గాని బుక్ చేయబడే పార్సిళ్ళు మరియు చిన్నచిన్న సామాన్లను తీసుకోవడం, డెలివరీ యివ్వడములకు సంబంధించిన అన్సిలరీ సర్వీసుల పనికి సీలువేసిన టెండర్లు బొంబాయి వి. టి లోని సెంట్రల్ రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ వారు 15-5-1961 తేదీన మధ్యాహ్నం 3-00 గంటలవరకు తీసుకొందురు.

నిర్ణీత టెండరు ఫారములు, టెండర్లను పరిశీలించడానికి ఉన్న షరతులను, విజయవంతంగా నెగ్గిన టెండరు వ్రాసి ఇవ్వవలసిన అగ్రిమెంటు ఫారములపెట్టుకు రు. 2/-లు చెల్లించి 10-5-1961 తేదీ మధ్యాహ్నం 3-00 గంటలలోగా డివిజనల్ సూపరింటెండెంటు (కమర్షియల్) సెంట్రల్ రైల్వే, సికిందరాబాద్ చిరునామానుంచి పొందవచ్చును. ఫారముల ఖరీదు వాపసు యివ్వబడదు.

టెండర్లు 18 5-1961 తేదీన 3-30 గంటలకు బొంబాయి వి. టి. లోని సెంట్రల్ రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ వారి కార్యాలయంలో తెరువబడును. ఆ సమయంలో హాజరవదలచిన టెండరర్లు గాని వారి ప్రతినిధులుగాని హాజరు కావచ్చును.

టెండరు ప్రకటన

నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆంధ్రప్రదేశ్

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సంబంధించిన ఈ క్రింద ఇవ్వబడిన పనులకై రిజిష్టర్డు కంట్రాక్టరుల నుండి మరియు ఇంజనీరింగ్ సంస్థల నుండి సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. పూర్తి వివరాలు, టెండరు పట్టికలు, స్పెసిఫికేషన్లు, ప్లానులు మొదలైనవి పబ్లిక్ వర్క్స్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ నాగార్జునసాగర్ ఎడమ కాలువ సర్కిల్ మిర్యాలగూడ కార్యాలయము నుండి కాలువ పనికి సెట్టు 18 అమ్మకపు పన్నుతోసహా రు. 8-16 నపై బ్యాంకు డ్రాఫ్టు పే అండ్ అక్కౌంట్స్ ఆఫీసర్ నెం 2 విజయవుర ఉత్తరమునకు డిమాండుడ్రాఫ్టు రూపములో చెల్లించి 6-5-1961 తేదీ తరువాత కార్యాలయం పనిచేయు దినములలో ఉదయము 11 గంటలనుండి సాయంత్రం 4-30 గంటల వరకు పొందవచ్చును.

టెండరు పత్రాలను కోరుతూ వచ్చే దరఖాస్తులు పై కార్యాలయానికి 5-5-61 లోగా బ్యాంకు డ్రాఫ్టుతోసహా చేరవలయును టెండర్లు 13-5-61 తేదీ 3 గంటల వరకు స్వీకరించబడును. అదే దినము సాయంత్రము 4-00 గంటలకు తెరువబడును.

వరుస నెంబరు	పని వివరము	పూర్తి కావలసిన గడువు	బయానా ధనం	సెక్యూరిటి డిపాజిట్టు అగ్రిమెంటుబాండుపై సంతకము చేసి దాఖలు చేయవలసిన ధనం.
1.	2.	3	4	5.
1.	మట్టి పని పాత ఎగ్జిట్ కాలువ చెయిన్ 171.00 నుండి చెయిన్ 184.50 వరకు కాలువగా మార్పుటకు	30 నెలలు	35611	రు. 35611

టెండరు వేయువారు యీక్రింద వ్రాసిన పత్రాలు దాఖలు చేయగోరుచున్నాము

1. ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేట్ 2 టెండరు ఇచ్చినవారి వద పని చేయుచున్న మిషనరీలిస్టు. 3. ఇదివరలో పూర్తిచేసిన పనులు ఆ పని యొక్క గడువు, మొత్తము విలువ 4. టెక్నికల్ పనివారున్నలిస్టు. 4 టెండరు కొరకు చెల్లించిన సొమ్ము తిరిగి ఇవ్వబడదు.

సం. భా. సత్యనారాయణ

సూపరింటెండింగ్ ఇంజనీర్ నాగార్జునసాగర్ ఎడమ కాలువ సర్కిల్, మిర్యాలగూడ, నల్లగొండజిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

రాంబాబు.....



గుంటూరు కేంద్రంగా నాగార్జున విశ్వకళాపరిషత్తు

:(o):

ప్రభుత్వానికి జిల్లాయువజనకాంగ్రెసు విజ్ఞప్తి

గుంటూరు ఏప్రిల్ 16

గుంటూరు జిల్లాలోని అన్ని కళాశాలలను అనుబంధించి నాగార్జున విశ్వ విద్యాలయమును స్థాపించ వలసినదిగాను, వ్యవసాయ విశ్వ విద్యాలయమును గుంటూరు జిలాలోనే స్థాపించ వలసినదిగాను. ప్రభుత్వాన్ని కోరుచూ గుంటూరు జిల్లా యువజన కాంగ్రెసు మహాసభలో తీర్మానం చేశారు.

నుప్రసిద్ధ దేశభక్తులు శ్రీ గోవింద వల్లభ పంత్ విద్యావేత్తలైన శ్రీ వియస్ కృష్ణ, సాహితీ సంపన్నులు, కవి సార్వభౌమ శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి, పత్రికారచయితలు శ్రీకోటంరాజు రామారావు గార్ల మరణానికి గాఢ సంతాపము తెల్పారు.

పది సంవత్సరములు అధికారములో నున్న కాంగ్రెసు వాదులు తమ అనుభవము కలిగినయితరకాంగ్రెసు వారికి అవకాశము కల్పించుటకు అధికారము నుండి స్వచ్ఛందముగా నిష్క్రమించి వంస్థ నిర్మాణ కార్యకలాపములలో శ్రద్ధ వహించవలసిందిగా కోరారు.

ప్రపంచ పురోగతి, దేశాభ్యున్నతి యువకులపై యుంది. కాంగ్రెసు నిర్వచించిన పోషలిస్టు సమాజ నిర్మాణావసరాన్ని దృష్టిలో పెట్టుకొని రానున్న జనరల్ ఎన్నికలలో అభ్యర్థులను నిర్ణయించేటప్పుడు మొత్తం స్థానాలలో మూడవ వంతు యువకులకు కేటాయించి, యువకులకు ప్రజాస్వామ్య పరిపాలనా, కాంగ్రెసు నిర్వహణలో అవకాశాన్ని అనుభవాన్ని కలుగజేయ వలసినదిగా అఖిల భారత కాంగ్రెసు సంస్థవారిని యీ సమావేశం వారు కోరుచున్నారు. కేటాయించిన స్థానములకు యువకులను నిర్ణయించడములో అయా యువజన కాంగ్రెసు కమిటీల సలహాలను తీసుకో వలసినదిగా కోరారు.

దగ్గుపాడు కాలువ పథకాన్ని వెంటనే అమలు పరచాలనీ, ఎట్టికాలయావన లేకుండ కాలువత్వవ్వకాన్ని ప్రారంభించాలనీ ఈసమావేశంవారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారిని కోరుతున్నారు. అభివృద్ధి పన్ను పనులు నుండి కనీసం కియకరక్షులలోపు రైతులనైనా మినహాయించాలనీ, కోరారు. రైతులపంటలకు కనీస ధరలను నిర్ణయించాలనీ, పంటలభీమా పథకాన్ని శాస్త్రమంతటా అమలు పరచాలనీ, వెంటనే గుంటూరు, తెనాలి పట్టణాలకు డ్రైనేజీ స్కీము పని ప్రారంభించాలనీ, గుంటూరులో క్రీడా భూమిని, నాటక రంగస్థలమును నిర్మించవలసినదిగాను ప్రభుత్వమును కోరారు.

చేనేత పరిశ్రమపై ఎక్సైజ్ సుంకం

మినహాయించాలని విజ్ఞప్తి

బొంబాయి, ఏప్రిల్ 16

గత శుక్రవారం ఇక్కడ సమావేశమైన అఖిల భారత చేనేత సంఘం వారు ప్రస్తుతం విధించబోతున్న ఎక్సయిజు పన్ను భారం నుండి చేనేత పరిశ్రమను తొలగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

75 లక్షల మంది చేనేత పారిశ్రామికుల క్షేమం దృష్ట్యా ఈ పన్ను రద్దు చేయలని అఖిలభారత చేనేత సంఘం అఖిలభారత చేనేత వస్త్ర ఉత్పత్తి విక్రయ సంఘం, ఇంకా ఇతర చేనేత సంఘాలు కలిసి వేరొక ప్రకటన గావించారు పై ప్రకటనలో ఈవిధంగా ఉన్నది.

"రిబేటు ధరలో తగ్గించువల్ల, మిల్లు వస్త్రాలమీద ఎక్సయిజ్ పన్ను దాదాపు ఏమిలేకుండా తగ్గించటం వల్ల నూలు, వస్త్ర కర్మాగారాలకు లోగడ ఇస్తున్న సూటికి పదిహేను వంతుల గాక సూటికి 5 నుండి 10 వంతులు వరకు నూలుపై అధికంగా ధరలు ఇస్తున్నందువల్ల, అత్యధికంగా పెరిగిన రంగులు, అర్పిలిక్కు నూలు, కెమికల్స్, ధరలవల్ల చేనేత పారిశ్రామికుడుగా పూర్తి గ్రంగిపోతున్నాడు ఈ బాధ లన్నిటికి మించిన బాధ ఎక్సయిజ్ పన్ను విధింపు పరిశ్రమకు ఎక్కువగా అవసరమయ్యే సన్ననూలుమీద ఈ పన్ను విధింపబడటం చేనేత పారిశ్రామికుని బాధ లువర్ణనాతీతమైనదనుకుంటవి "

"ఈవిధంగా పన్ను విధించటం, ప్రభుత్వం ఇన్నాళ్ళుగా చేనేత పరిశ్రమకు, గృహపరిశ్రమలకు ఎంతగానో సహాయం చేస్తామని చెప్పేదానికి విరుద్ధంగా వున్నవి ప్రభుత్వం అఖిల భారత చేనేత సంఘ అధ్వర్యాన అనేక ఉపయోగకర కార్యక్రమాలను జరిపిస్తోంది. ఒక చేతిలో అమృతభాండం ఇంకో చేతిలో విషపు పాత్ర అందించటం ప్రభుత్వ సిద్ధాంతాలకి సరిపడని విషయం ఒక వంక చేనేత పరిశ్రమ కోసం సంవత్సరానికి 5 కోట్ల రూపాయిలు ఖర్చు పెడ్తున్న ప్రభుత్వం, పాలకు సుమారు, 0 64 కోట్ల రూపాయిలు మాత్రం వచ్చే ఈ పన్నును విధించటం అసమంజసం. సన్నని నూలు వల్ల తయారయ్యే అతి సున్నిత వస్త్రాలు మనకు విదేశీ ద్రవ్యాన్ని సంపదించి పెడ్తున్నది. జపాన్, చైనా, పాకిస్తాన్ పోటీలకు తట్టుకొని మన పరిశ్రమ నిలబడాలంటే, ఈ కొత్త పన్ను విధింపుప్రతిబంధకం.

ద్రవిడ మున్నేట్ర కజగం నుంచి 20 వేలమంది రాజీనామా

మద్రాసు, ఏప్రిల్ 16

ద్రవిడ మున్నేట్ర కజగం నాయకుడు శ్రీ ఇ వి కె సంపత్‌తోపాటు, ఇంతవరకు 20 వేల మంది కార్యకర్తలు రాజీనామా ఇచ్చారు.

ఈ విషయాన్ని శ్రీ సంపత్ నేడు పి టి ఐ విలేఖరికి తెలియపరుస్తూ 24 గురు పంచాయతీ అధ్యక్షులు పార్టీలోనించి రాజీనామా యిచ్చినటున్నా అతూరు పరిసరాలలో 86 సానిక సంఘాలు తనను అనుసరిస్తూ, పార్టీనుంచి విడిపోయారట

భాషకన్నా భావమే ప్రధానం

:(o):

'నాట్యకళాధురీణ' శ్రీ ఆవేటి నాగేశ్వరరావు సన్మానసభలో శ్రీ జె. యన్. వాఘ్మే అభిభాషణ

బందరు, ఏప్రిల్ 16

సినిమాలు ప్రబలిన యీ రోజుల్లో కూడా నాటకాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయి. జర్మనీ మొదలగు పాశ్చాత్య దేశాలలో నాటకరంగం బాగా అభివృద్ధి చెందింది. భాషకంటే భావ ప్రకటనవల్లనే మన్నమెక్కువగా ఆకర్షింప, తన్మయత చెందగలం' అని కృష్ణాజిల్లా న్యాయమూర్తి శ్రీ జె. యన్. వాఘ్మే గత గురువారం స్థానిక పురమందిరంలో 'నాట్యకళాధురీణ' శ్రీ ఆవేటి నాగేశ్వర్రావు సన్మానసభకు అధ్యక్షతవహిస్తూ ఉద్ఘాటించారు.

సన్మాన సంఘార్యకులు శ్రీ సన్నాల వేణుగోపాలరావు (ఫణిపాలక సంఘాధ్యక్షులు) అహుతులకు స్వాగతం చెప్పారు.

తమ అధ్యక్షోపన్యాసంలో శ్రీ వాఘ్మే సినిమాలు బాగా అభివృద్ధి చెందిన యీరోజుల్లో కూడా, నాటకములు ప్రజలను ఏ విధంగా ఆకర్షించుచున్నది, జర్మనీ మొదలగు పాశ్చాత్య దేశాలలో నాటక రంగం ఎంత అభివృద్ధి చెందినది వివరించారు. విదేశాలలో వలె, "చలన రంగస్థలము" ఏర్పాటు మనకు కూడా పన్ను; నాటకములు యింకా ఎక్కువ రక్తికట్టగలదన్నారు. భాషకంటె, భావప్రకటన వల్ల మన మెక్కువగా ఆకర్షింపబడి, తన్మయత చెందగలమనీ. శ్రీ నాగేశ్వరరావు "శకారుని" పాత్ర (వసంతసేనలో) ప్రశంసా పాత్రముగా నున్నదనీ, యిటువంటి ప్రతిభావంతమైన నటకుని కలిగియుండుట, ఆంధ్రనాటక రంగానికి సర్వకారణము కాగలదని అన్నారు.

శ్రీ నాగేశ్వరరావు కొన్ని స్థానిక సంస్థల సహాయార్థం యిచ్చిన ప్రదర్శనలను గూర్చి చెపుతూ శ్రీ వాఘ్మే శ్రీ నాగేశ్వరరావు నటకుడే గాక ఉదార హృదయుడు. నిరాడంబరమైనవ్యక్తి అన్నారు.

తరువాత, శ్రీ గోపాలరావు బందరు పౌరుల పక్షమున, శ్రీ నాగేశ్వరరావుకి వారి సతిమణి "నాట్యభారతి" శ్రీమతి చెలంయమ్మకు సన్మానపత్రం సమర్పించారు. పట్టణ కళాకారుల తరపున, శ్రీ నటశ్రీ మురొక సన్మాన పత్రం సమర్పించారు. పట్టణ పౌరుల తరపున శ్రీ గోపాలరావు పెద వెండి కప్పును శ్రీ నాగేశ్వరావుకి చిలకల పూడిలోని డా॥ రాజు శ్రీమతి చెల్లాయమ్మకు ఒక రాండి కప్పును బహూకరించారు. శ్రీయుతులు నాదెళ్ళ పురుషోత్తం పి వి నారాయణరాజు "కురుక్షేత్రం" లో కృష్ణ పాత్ర సమరంగా నిర్వహించిన శ్రీమతి కోటీశ్వరమ్మకు "రజత వేణువు"ను బహూకరించారు శ్రీ నటశ్రీ రజత విగ్రహము (శ్రీ సూర్యనారాయణ స్వామిది)

శ్రీ నాగేశ్వరరావుకు చిన్న రజత పాత్ర కుమారి లక్ష్మీ వసంతి (హరిశ్చంద్రలో "లోహితాసుని" పాత్రకు) బహూకరించారు శ్రీ గోపాలరావు శ్రీమతి కోటీశ్వరమ్మకు మరొక రజత పాత్రను బహూకరించారు. కళాకారులతరపున శ్రీ నాగేశ్వరరావుకు "రజత ఫలకం" బహూకరించ బడింది. ఈ పీఠ్ఠు తయారు చేసిన శ్రీ చెరుకూరి శేషగిరిరావుకు నూతన వస్త్రములు బహూకరించబడినవి, శ్రీ నాగేశ్వరరావుకు, హనీఫ్ అండ్ సన్సు వారు నూతన వస్త్రములను బహూకరించారు. స్థానిక శ్రీ కళానికేతన్ (నాట్య మండలి) వారు శ్రీ నాగేశ్వరరావుకు పూలమాలవేశారు. ఈ బహుమతులన్నీ శ్రీ వాఘ్మే వంబిపెట్టారు తరువాత "నటశ్రీ", "మురభి" నాటక సమాజంలోని యితర పాత్రలు నిర్వహించే నటకులను పరిచయం చేసి, పూలమాలాలంకృతులను చేశారు.

ఆంధ్ర జాతీయ కళాశాలాధ్యాపకులు శ్రీ భాగవతుల కుటుంబరావు ప్రసంగిస్తూ, కళలకు నిలయమైన బందరు పట్టంలో, నాటక కళలో అరితేరిన శ్రీ నాగేశ్వరరావుకు సన్మానం చేయడం గొప్ప విషయమనీ, భారతీయ సంస్కృతిలో నాటక కళకు విలక్షణమైన స్థానమున్నదని ఉత్తమమైన, బ్రహ్మానందానికి సమానమైన ఆనందాన్ని కలుగచేసేది నాటకమని అన్నారు. ప్రాచీన కాలంలో మన నాటకగీతులను గూర్చి వివరించారు.

తరువాత కలి పొదుపా ' శ్రీ వువ్వాడ శేషగిరిరావు పౌరాణికాలలో నటనంతా భూటకమనీ, ప్రాచీన నాటకలు నేటి సాంఘిక నాటకాలను వెనుకకు నెట్టుచున్నాయని అనుకరణ ఉన్నంతవరకు మన తెలుగువారిగతి యింతేననీ, శ్రీ నాగేశ్వరరావు "శకారుని" పాత్ర ఉత్తమమైనదిగా వుందని ప్రశంసిస్తూ ప్రసంగించారు. పురపాలక సంఘ సభ్యులు శ్రీ విన్నకోట వెంకటస్వామి నాయుడు, నాయుడు నాగేశ్వరరావు కుందా పిచ్చయ్య, పింగళి లక్ష్మీనరసింహారావు, శ్రీ నాగేశ్వరరావు నటనాకౌశలమును గూర్చి కొనియాడుతూ ప్రసంగించారు.

శ్రీ నాగేశ్వరరావు ఉచిత రీతిని సమాధాన మిచ్చారు.

శ్రీ సరస్వతీ కళా సమితి కార్యదర్శి శ్రీ భావరాజు నర్సింహారావు, శ్రీ నాగేశ్వరరావు కార్యదక్షతను కళాకౌశలాన్ని ప్రశంసించి, మరల 2 ఏండ్ల తరువాత యీ పట్నములో ప్రదర్శనాలు యివ్వవలెనని శ్రీ నాగేశ్వరరావును కోరుతూ, వందన సమర్పణ చేశారు. (స్వ.వి)

గ్రామాలలో విరివిగా లఘు పరిశ్రమలు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష

దాపోలి, ఏప్రిల్ 16

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై బి చావన్ కొంకణ తీరంలోని చిన్న రేవులను పరిశీలించే నిమిత్తం పర్యటిస్తూ దారిలో హర్నాయ్ గ్రామం వచ్చారు గ్రామస్థులు హార్దధ్యానాలతో శ్రీ చావన్‌కు స్వాగత మిచ్చారు

పాలమాట్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ చావన్ ఇలా అన్నారు. "కొంకణ ప్రాంత ఆర్థికాభివృద్ధి కొరకు ఈ జిల్లాలోని గ్రామాలన్నిటిలో లఘుపరిశ్రమలు విరివిగా నెలకొనాలి. కాక, మామిడి జీడిపప్పు ఉత్పత్తికి కాస్త విజ్ఞానాన్ని ఉపయోగించి అధిక ఫలం పొందే మార్గాన్ని అలోచించాలి "

9 వ సారి రక్తదానం: శ్రీ గోపీకిషన్ త్యాగం

హైదరాబాద్, ఏప్రిల్ 15

పార్లమెంటు సభ్యులు శ్రీ ఉస్మాన్ అలీఖాన్ కార్యదర్శి శ్రీ గోపీకిషన్ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని బడ్ బాంక్‌కు 9 వ సారి రక్తదానం చేశారు. డా. యన్. రామయ్యగారు రక్తదానాన్ని ఆసుపత్రి అధికారుల తరపున గ్రహించారు

శ్రీ గోపీకిషన్ ఇకమీదట ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని నిర్ణయించుకున్నారట.

ఉస్మానియా ఎం. బి. బి. ఎస్. పరీక్షల ఫలితాలు

గత మార్చిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన ఎం. బి. బి. యస్. ప్రథమ, ద్వితీయ ఫైనల్ పరీక్షఫలితాలు ఈదిగువ ప్రచురించబడినవి.

M.B., B.S. I

Following have passed:—
Roll Nos: 1 3 4 6 7 8 10 11 18 20 23 24 25 26 28 31 34 35 38 41 43 45 46 49 54 56 58 59 60 62 63 67 68 78 81 83 84 85 86 89 90 (Distinction in Anatomy), 93 96 98 99.
102 05 08 12 13 17 20 21 22 24 26 29 34 35 37 (Distinction in Physiology) 38 (Distinction in Anatomy), 43 44 46 (Distinction in Physiology), 47 51 54 57 59 61 64 65 67 69 71 72 73 75 79 81 85 87 89 91 92 94 96 99.
Following have completed the examination:—
Roll Nos: 16 42 48 53 153 182.
Following have passed in Anatomy only:—
Roll Nos: 9 13 14 15 17 22 27 29 30 32 33 36 39 40 47 51 52 55 69 73. 82 91 95 97.
100 06 10 14 15 19 25 28 31 36 39 42 56 62 63 66 83 88 90.
Following have passed in Physiology only:—
Roll Nos: 37 71 77 101 149 155 174.

M.B., B.S. II

Following have passed:—
Roll Nos: 200 204 206 (Distinction in Forensic Medicine), 209 (Distriction in Forensic Medicine), 211 213 217 223 228 233 234 235 237 (Distinction in Forensic Medicine) 245 246 248 250 251 254 255 258 (Distinction in Forensic Medicine) 259 279 (Distinction in Foresnic Medicine) 281 (Distinction in Forensic Medicine) 283 284 285 286 287 289 291 (Distinction in Forensic Medicine) 293 294 295 296 297 300 302 303 305 (Distinction in Forensic Medicine) 206 307 310 311 (Distinction in Forensic Medicine) 312 314 (Distinction in Forensic Medicine) 315 316 317 321 (Distinction in Forensic Medicine) 327 329 (Distinction in Forensic Medicine) 332 (Distinction in Forensic Medicine) 334 335 336 337 338 (Distinction in Forensic Medicine) 340 342 (Distinction in Forensic Medicine) 351 357 363 365 366 367 370 371 373 (Distinction in Forensic Medicine 374 377 379 382 383 384 387 (Distinction in Forensic Medicine) 389 (Distinction in Forensic Medicine) 394 395 (Distinction in Forensic Medicine) 396 400 409 410 411 414 (Distinction in Forensic Medicine) 415 416 418.

Completed

Following have completed the examination:—
Roll Nos: 201 02 03 12 19 20 26 27 29 30 31 36 38 39 41 62 63 64 65 67 68 69 71 73 74 75 76 77 78 80 99.
301 20 22 23 24 26 30 44 45 46 47 49 50 52 54 85 97 99.
401 03 17.

PASSED IN GROUPS

Following have passed in the Group(s) mentioned against their Roll Nos:
Roll Nos: 205 3; 207 1, 2 & 3; 208 2 & 3; 210 1 & 2; 214 3; 215 3: 216 2, 3 & 4; 221 3; 222 1, 3 & 4; 224 2; 225 1 & 3; 232 1, 3 & 4; 240 1; 242 1, 3 & 4; 244 1; 247 2 & 4; 249 1, 3 & 4; 252 1. 3 & 4; 253 1 & 3; 256 1 & 4; 260 1, 2 & 3; 261 2, 3 & 4; 266 3; 270 2; 272 4; 282 1, 3 & 4; 288 1 & 3; 290 1, 2 & 3; 298 1; 304 1 & 3; 308 1; 313 1 & 2; 318 1, 3 & 4; 319 1 & 3; 325 1, 2 & 3; 328 1; 331 4 333 1, 2 & 3; 339 2; 341 2, 3 & 4; 353 1 2 & 3; 355 1, 2 & 3; 356 1; 358 1 & 2; 359 4; 360 1 3 & 4; 361 1 & 3; 268 3; 372 1, 2 & 3; 376 1, 2 & 3; 378 3 & 4; 380 1, 3 & 4; 381 3 & 4; 386 1; 386 1, 3 & 4; 390 2, 3 & 4; 391 1, 2 & 3; 392 2 & 3; 393 1 2 & 3; 398 2; 402 1; 2 & 3; 404 1, 2 & 4; 405 1 & 3; 407 1 & 2; 408 3 & 4; 412 3; 413 1 & 3; 419 4.
Group 1 ... Materia Medica & Pharmacology.
Group 2 ... Pathology & Bacteriology.
Group 3 ... Forensic Medicine.
Group 4 ... Social Medicine & Public Health.

M.B.,B.S. Final (Old & New)

Following have passed:—
Roll Nos: 422 24 25 26 28 30 32 34 35 37 38 39 44 45 46 48 49 52 53 54 55 56 57 58 59 60 61 62 67 69 73 75 76 77 78 79 80 81 82 83 84 86 (Distinction in Midwifery) 90 92 94.
502 03 06 07 (Distinction in Midwifery) 08 09 10 14 17 18 21 22 23 24 25 26 29 30 32 33 34 35 36 38 39 40 41 42 48 50 51 52.

Completed

Following have completed the examination:—
Roll Nos: 420 33 63 65 66 88 89 91 95 97 99.
511 12 15 16 37 43 44 53 54 55.

PASSED IN GROUPS

Following have passed in the Group(s) mentioned against their Roll Nos:—
Roll Nos: 421 2, 3 & 4; 423 1 3 & 4; 427 1, 3 & 4; 329 2 & 4; 431 2 & 4; 440 1, 3 & 4; 441 1, 3 & 4; 442 2, 3 & 4; 443 1, 3 & 4; 447 4; 450 1 & 4; 451 1 &4; 464 2, 3 & 4; 468 2 3 & 4; 470 3 & 4; 471 1, 3 & 4; 472 1 & 4; 474 1, 2 & 3; 485 1; 487 1, 3 & 4; 493 1 3 & 4; 496 1, 3 & 4; 498 1, 3 & 4; 500 1 & 4; 501 1, 2 & 3; 504 3; 505 1, 2 & 4; 513 3 & 4; 519 1, 3 & 4; 520 1, 3 & 4; 528 2 3 & 4; 531 2, 3 & 4; 545 1, 3 & 4; 546 1, 3 & 4; 547 2, 3 & 4 549 2, 3 & 4.
Group 1 ... Medicine.
Group 2 ... Surgery.
Group 3 ... Midwifery.
Group 4 ... Ophthalmology.

అంగోలా జాతీయ వాదులపై చర్యలు

పోర్చుగల్‌కు కనువు చాలా మదతు

లండన్, ఏప్రిల్ 16

ఉత్తర అంగోలాలో దౌర్జన్యవాదులను నిర్బంధించుటలో పోర్చుగీస్ ప్రభుత్వానికి కాంగో సేనలు తోడ్పడుతున్నట్లు లిస్బన్ పత్రికా వార్తలవల్ల తెలుస్తోంది

పోర్చుగీస్ రక్షణ దళాల వారు వెన్నంటి తరుముతున్న దౌర్జన్యవాదులు, సరిహద్దులు దాటి కాంగోలో జొరబడకుండా కనవుబు సైనికులు సరిహద్దుల్లో కాపలా కాస్తున్నారు

చిరస్మరణీయుడు టాగూరు

శతజయంత్యుత్సవ సభలో ప్రసంగం

మచిలీపట్నం, ఏప్రిల్ 17

శ్రీ టాగూరు శతజయంత్యుత్సవము భారత విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు శ్రీ విట్టా బాలకృష్ణ శాస్త్రి అధ్యక్షతను, ఆంధ్ర ట్యుటోరియల్ కాలేజీ హాలులో గురువారం నాడు జరిగింది

శ్రీ శాస్త్రి రవీంద్రనాథ టాగూరుకు గొప్ప కవిగా, దేశ భక్తునిగా, వేదాంతిగా, స్వామి వివేకానందునివలె పశ్చిమ దేశాలలో తన సందేశాన్ని అందజేసినందుకు, జోహారు లర్పిస్తూ ప్రసంగించారు టాగూరు మహాకవి గీతాంజలి, సాధన మన జాతీయ గీతం "జనగణ మన"లను రచించి "గురుదేవు"నిగా మహాత్మా గాంధీ మెప్పు పొందారని వారు మన దేశంలోనే గాక యితర దేశాలలో కూడా చిరస్మరణీయులని అన్నారు. శ్రీ టి యస్. మూర్తి టాగూరు విరచితములైనవి కొన్ని ముఖ్య ఘట్టములను చదివారు. (స్వ. వి)

నగరంలో నేడు

ఫిబ్రవరి 10న జరిగిన వక్తృత్వ పోటీలలో గెలుపొందిన ముగ్గురు విద్యార్థులకు సుల్తాన్ బజారులోని శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో సోమవారం సాయంకాలం గం॥ 5లకు బహుమతి ప్రదానం జరుగుతుంది.

శ్రీ కొండవల్లి సత్యగిరిరావు బొమ్మల ప్రదర్శనం జరుగుతుంది.

శ్రీ శివశంకరస్వామి సభకధ్యక్షత వహిస్తారు.

బాపట్లలో పోలియో

బాపట్ల, ఏప్రిల్ 16

ఈవారంలో రైలుపేటలోముగ్గురు పసిపిల్లలకు పోలియో వ్యాధి సోకింది. వారు ముగ్గురు ఆస్పత్రిలో కోలుకుంటున్నారు.

రష్యా-చైనా వాణిజ్య సంప్రదింపులు

మాస్కో, ఏప్రిల్ 16

చైనా విదేశ వాణిజ్య మంత్రి శ్రీ యి.బి. చుంగ్ నాయకత్వాన ఇక్కడ వచ్చిన చైనా ప్రతినిధి వర్గం, సంప్రదింపుల అనంతరం ఈ రోజే తిరిగి వెళ్ళి వెళ్ళింది.

ఈ సంవత్సరం సోవియట్ రష్యా చైనాకు మానె, విద్యుచ్ఛక్తి పరిశ్రమలకు అవసరమైన సామగ్రి నీ. ట్రాక్టర్లు, కార్లు; ఉక్కుకోలర్లు, నాన్ ఫెరస్‌లోహాలు, 5 లక్షల టన్నుల పంచదార, సరఫరా చేస్తుంది తిరిగి బదులుగా చైనా టిన్, పాదరసం, నాన్- ఫెరస్‌లోహాలు, కెమికల్స్ ఉన్ని నిల్కు బట్టలు, మొదలైన వాటిని సరఫరా చేస్తుంది

హెచ్చు జీతాల సాధనకు ఉత్కళ పోలీసుల కార్యాచరణ సంఘం

కటక్, ఏప్రిల్ 16

ఉత్కళ రాష్ట్ర వేతన నిర్ణయ సంఘం శిఫారసులపట్ల పోలీసు ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టరు, అదిగాగల నాన్‌గజిటెడ్ పోలీసు సిబ్బంది అసంతృప్తిని వ్యక్తపరచారు.

నాన్‌గజిటెడ్ పోలీసు సిబ్బంది ఇటీవల ఒక సమావేశం జరిపి, తమ కోర్కెలను ప్రభుత్వానికి నివేదించుటకు తీర్మానించుకున్నారు. ఈ సమావేశం "బరాబటి క్రీడా భూమి"లో ప్రభుత్వ పరిగణన పొందిన ఒరిస్సా పోలీసు సిబ్బంది సంఘం యాజమాన్యన జరిగింది.

ప్రభుత్వంతకు కోర్కెలను యీతీర్పనిచో కార్యసాధనకు ఒక కార్యాచరణ సంఘాన్ని గూడా ఆ సమావేశంలో నియమించారు.

రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు సంఘటిత మార్గాన తమ కోర్కెల సాధనకు ఆందోళనప్రారంభించటం ఇదే మొదటిసారి.

పరలకు అనుగుణ్యంగా కార్మికులకు వేతనాలు

:(o):

అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు విషయ నిర్ణయసభ తీర్మానాలు

యమునానగర్, ఏప్రిల్ 16

పంచవర్ష ప్రణాళికా లక్ష్యాలు సాధనకు అవరోధం కలిగించే చర్యలను అణచివేయ దానికి ప్రభుత్వం ముస్తుందు గట్టి చర్యలు గైకొనాలని భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు విషయ నిర్ణయసభ నిన్నటిదినం ఒక తీర్మానం గావించింది.

పబ్లిక్ రంగంలోను, ప్రయివేటు రంగంలోను నెలకొల్పుతున్న భారీ పరిశ్రమల వల్ల లభించే అధికాదాయం సవ్యంగా పంపిణీ జరిగేట్లు చూడాలని గూడ విషయ నిర్ణయసభ అర్థించింది.

విషయనిర్ణయ సభ గావించిన యీ తీర్మానాలపై రేపు (17 వ తేది) మహాసభలో చర్చ జరుగుతుంది

అరికాభ్యున్నతి శరవేగంగా సాగిపోతున్నా, ప్రణాళికా సాంఘిక లక్ష్యాల పలితం గమనీయంగా ముందుకు సాగలేదని ఆ తీర్మానంలో వ్యక్తపరిచారు.

పెరుగుతూన్న ధరలవట్ల ఆందోళన వ్యక్తపరుస్తూ, ధరవరలకు, కార్మికుల వేతనానికి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి, రెంటికి సరియైన సామ్యత ఇదర్చాలని మరో తీర్మానంలో కోరారు.

వేతనాల సంబంధ నియామకం పరిశ్రమలలో కార్మికుల భాగస్వామ్యం, నిర్బంధ మధ్యవర్తిత్వ పరిష్కారం, సాంఘిక భద్రతా పథకాలు గురించి గూడ విషయ నిర్ణయ సభలో తీర్మానాలు జరిగాయి.

Printed by K. R. Pattabhiram, B.A at the "Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad and published by K. R. Nandagopal, I.M.E.E. for the Proprietors "Andhra Bhoomi" Editor: P. Nageshwara Rao.

తృతీయ ప్రణాళికలో రైలు సౌకర్యాల అభివృద్ధి

సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ వివరణ

బొంబాయి, ఏప్రిల్ 16

"మూడవ పంచవర్ష ప్రణాళిక క్రింద రైల్వేలకు 187 కోట్ల రూపాయిలు కేటాయించినట్టు కేంద్రా రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ డి. ఆర్. ఖన్నా విలేకరుల గోష్ఠిలో అన్నారు.

3 వ ప్రణాళిక క్రింద సెంట్రల్ రైల్వే వారు అదనపు రళ్ళను నడుపుతారని శ్రీ ఖన్నా చెప్పారు. అదనంగా నడపబడే రైళ్ళు ఇవి. బొంబాయి-సికింద్రాబాదుల మధ్య హైదరాబాద్ మద్రాసుల మధ్య, బొంబాయి లక్నోల మధ్య రోజూ ఎక్స్‌ప్రస్ బండ్లు నడుస్తవి. బొంబాయి ఢిల్లీల మధ్య వారానికి ఒకసారి బొంబాయి మద్రాసుల మధ్య ప్రతి రోజూ, బొంబాయి విజయవాడల మధ్య వారానికి ఒకసారి జనతా ఎక్స్‌ప్రస్ బండు నడుస్తవి.

పూనా బొంబాయిల మధ్య, బొంబాయి నాగపూర్‌ల మధ్య, బాంద్వా కాసిగూడాల మధ్య (మీటర్ గేజ్) మన్మాడ్ థోండ్ మధ్య, మన్మాడ్ జాల్నా మధ్య, థోండ్, మన్మాడుల మీదుగా పూనా నాగపూర్ల మధ్య పూనా సోలాపూర్ మధ్య, ఇటార్సీ భోపాల్‌ల మధ్య, ఇటార్సీ అలహాబాద్‌ల మధ్య అమెరోటి నాగపూర్ల మధ్య, భోపాల్ అగ్రా కంటోన్మెంటులమధ్య, థోండ్ బర్మన్మతీల మధ్య, పాసింజరు రళ్ళు నడుస్తవి. "ఇదే వినంగా బండ్లు నడపాలని అనలు ఆలోచనకానీ, రైలు పెట్టెలు తగినన్ని లభించడాన్ని పట్టి, ఇతర వసతుల్ని బట్టి ఏవైనా మార్పులు అవసరమవుతవేమో తెలీదు అన్నారు శ్రీ ఖన్నా.

ప్రస్తుత ఉపయోగంలో వున్న ఒకటవతరగతి పెట్టెలను మార్చివేసి "ఇంటిగ్రేల్‌కోచ్ ఫాక్టరీ"లో తయారైన పెట్టెలను ఉపయోగించాలని రైల్వే అధికారులు ఆలోచిస్తున్నారని, ప్రథమంలో వ్యయోగాత్మకంగా కొత్తపెట్టెలను గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్, బొంబాయి - మద్రాసు ఎక్స్‌ప్రెస్, కలకత్తా - నాగపూర్ మెయిల్, పంజాబ్ మెయిల్‌లలో ప్రవేశపెడతారని, ఈ ఏర్పాటువల్ల ప్రస్తుతం ఒకటవతరగతి ప్రయాణీకుల రద్దీ కొంతవరకైనా సర్దుకుంటుందని భావిస్తున్నామని శ్రీ ఖన్నా అన్నారు.

బొగ్గు రవాణాసమస్య

బొగ్గు రవాణాలు పెరిగినందున, శీత వ్యవధాళిక కాలంలో, ఉత్తర రైల్వేలోని ఫియోకీ (అలహాబాద్) నుండి ఆగ్నేయరైల్వేలోని కట్టిస్టేషన్‌కు ప్రస్తుతం అందుతున్న 650 వాగన్ల బొగ్గు సరఫరా సుమారు 800వాగన్ల వరకూ పెరుగుతుందని తలుస్తున్నట్లుగా శ్రీ ఖన్నా వివరించారు.

సెంట్రల్ రైల్వేవారు 191మైళ్ళు పొడవుగల జగత్పూర్ - భూస్వాల్ మధ్య విద్యుచ్ఛక్తి రైళ్ళ ఏర్పాటును మహారాష్ట్రంలో నూతనంగా కొంకణ రైల్వేను 8 వ ప్రణాళికాకాలంలోనే పూర్తిచేయాలనిశిస్తున్నారని ఆయన అన్నారు. రెండు పనులకుగాను సుమారు 14.96 కోట్ల రూపాయలు వ్యయమవుతాయి.

జగత్పూర్ - భూస్వాల్‌ల మధ్య విద్యుచ్ఛక్తి చేయటం 1964కు గాని సాధ్యంకాదనీ, అందుకుగాను ప్రత్యేకం విద్యుచ్ఛక్తి సరఫరాకుగాను రెండు స్టేషన్లవద్ద విద్యుదుత్పత్తి కేంద్రాల నిర్మాణం జరిగింతరవాత తప్ప ఈపని ప్రారంభిస్తారని శ్రీ ఖన్నా వివరించారు.

కాళహస్తి నాయీబ్రాహ్మణ సంఘం

కాళహస్తి, ఏప్రిల్ 16

కాళహస్తి దేవస్థానంముందు ప్రవహించు స్వర్ణముఖినది ఒడ్డున సాంప్రదాయంగ వస్తూయున్న శ్రీ స్వామివారి మొక్కుకొదులు (తలనీలాలు) స్థానిక క్షౌరకులచే చేయుచుండుట జరుగుచున్నది. కాని యితర సంఘములు పాటలుపాడి కౌరకులచే పని చేయించుటకు పూనుకొనుట సంప్రదాయానికి భిన్నమని భావిస్తూ యీ సంఘములకు న్యాయము కలుగునట్లు పట్టణ నాయీ బ్రాహ్మణ కార్యవర్గము పూనుకోవాలని ఇటీవల పట్టణనాయీ బ్రాహ్మణ సంఘంలో తీర్మానించారు.

శ్రీ సింగమాల మునిరత్నం సభకధ్యక్షత వహించారు.

గణతంత్రపరిషత్ నిజస్వరూపం

:(o):

స్వతంత్రపార్టీతో చేతులు కలపటంతో బట్టబయలైందని శ్రీ సంజీవ రెడ్డి ప్రకటన

కటక్, ఏప్రిల